విశాలాంధ్ర

తిరుపతి జిల్లా

చిత్తూరు జిల్లా

మంగళవారం 17 సెప్టెంబరు 2024 8 పేజీలు

విశాలాంధ్ర - గుడిపాల: గుడిపాల మండలంలోని మెట్ట భూములలో ప్రతి ఏటా రెండు వేల ఎకరాల్లో రైతులు వేరుశనగ పంట సాగు చేసేవారు. ఈ సంవత్సరం కూడా ఖరీఫ్ సాగులో వేరుశనగ ఈ-క్రాప్ నమోదైంది. మండలంలో వర్షాధారంగా ఖరీఫ్ సీజన్లో ముఖ్య వాణిజ్య పంట అయిన వేరుశనగ పంటను సాగు చేయడం ఆనవాయితీ. అయితే ఏడాది కూడా తొలకరి వర్షాలు కురవడంతో ఎంతో ఆశగా రైతులు వేరుశనగ పంట సాగు చేశారు. జూన్ నెలలో 68 శాతం వర్షపాతం నమోదు కాగా రైతులందరూ ఎంతో ఆశతో వేరుశనగ విత్తనాలు విత్తుకోవడం జరిగింది. అయితే జూలై నెలలో వర్షపాతం 11 శాతానికే పరిమితమైంది. ఇక ఆగస్టు నెలలో 14 శాతం వర్షపాతం నమోదు కాగా వేరుశనగ పంట పూర్తిగా దెబ్బతినింది. ప్రధానంగా పంట ఊడలు దిగే స్థితిలో ఉండగా కీలకమైన దశలో వరుణ దేవుడు మొహం చాటేశాడు.

ఖరీఫ్‌పై కరుణించని

వరుణ దేవుడు

- తీవ్రంగా నష్టపోయిన వేరుశనగ రైతులు

2లో

రాష్ట్రంలో రైతు సాధికార సంస్థ ఆంధ్ర ప్రదేశ్ ప్రజా భాగస్వామ్య ప్రకృతి వ్యవసాయం ద్వారా అమలు చేస్తున్న ప్రకృతి వ్యవసాయ కార్యక్రమంలో మహిళా సంఘాల పాత్ర అద్భుతం అని తిరుపతి జిల్లాలో పర్యటిస్తున్న మెక్సికో దేశ ప్రతినిధి బృందం ప్రశంసించింది. మెక్సికో ప్రభుత్వ ఏరియా డైరెక్టర్ డియాజ్ మరియా నేటివిటీ నేతృత్వంలో మెక్సికో బృంద సభ్యులు తిరుపతిలోని ఓ హోటల్లో సోమవారం రైతు సాధికార సంస్థ అధికా రులతో తమ మొదటి రోజు క్షేత్ర సందర్శనపై తమ అభిప్రాయాలను వెలిబుచ్చారు. మహిళలు వ్యవసాయంలో, ముఖ్యంగా ప్రకృతి వ్య సాయ కార్యక్రమ అమలులో చురుకైన పాత్ర పోషిస్తున్నారని కొని యాడారు.

2

ప్రకృతి వ్యవసాయ అమలులో

మహిళల పాత్ర అద్భుతం

- మెక్సికో ప్రతినిధుల ప్రశంస

అవసరమైతే...

పుంగనూరు నుండి పోటీ చేస్తా

- నియోజకవర్గాన్ని టిడిపి అభివృద్ధి చేస్తే అభినందిస్తా
- ప్రజా సమస్యల పరిష్కారం కోసం వార్డు పర్యటన చేస్తా
- రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి

విశాలాంధ్ర - పుంగనూరు: రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి పుంగనూరు పర్యటన నేపథ్యంలో తెలుగుదేశం పార్టీ శ్రేణులు ఆయనను అడ్డుకుంటా రనే ఉద్దేశంతో పోలీసులు భారీగా పుంగనూరులో మోహ రించడం జరిగింది. ముఖ్యం గా మున్సిపాలిటీలో పార్టీ నాయ కులు, కార్యకర్తలతో సమావేశమయ్యే అవకాశం ఉండడంతో మున్సిపల్ కార్యాలయం ఎదుట పోలీసులు భారీగా మోహరించి తమ గుర్తింపు కార్డులు ఉంటే తప్ప వైసిపి నేతలను కార్యాలయంలోకి అనుమతిం చకుండా పోలీసులు అడ్డుకోవడం జరిగింది. దీనితో పోలీసులు, వైసీపీ కార్యకర్తల మధ్య స్వల్ప ఉద్రిక్తత చోటుచేసుకుంది. వైసీపీ శ్రేణులు మాత్రం పోలీసులను నెట్టి వేసి కార్యాలయంలోకి వెళ్లడం జరిగింది. అనంతరం కార్యాల యంలోకి వచ్చిన రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి పార్టీ నాయ కులు కార్యకర్తలతో సమావేశమై మీడియా సమావేశం నిర్వహించారు.

2

హమాలీ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

ఇల్లు లేని వారికి ఇంటి జాగా చూపించాలి: సిపిఐ డిమాండ్

విశాలాంధ్ర - తిరుపతి: తిరుపతి నగర కేంద్రమైన లీలా మహల్ సెంట ర్లో ఉన్నటువంటి హమాలి శాఖ సమావేశం సోమవారం సాయంత్రం 5 గంటలకు చిన్నబ్బా అధ్యక్షతన జరిగింది ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా సిపిఐ జిల్లా కార్యదర్శి పి.మురళి హాజరయ్యారు. అనంతరం సభ్యులు ఉద్దేశించి సిపిఐ జిల్లా కార్యదర్శి పి.మురళి మాట్లాడుతూ తిరుపతి పట్టణంలో అనేక రంగాల్లో పనిచేస్తూ ఉన్నటువంటి ఆమాలీ కార్మికులకు ప్రభుత్వమే సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి బోర్డు ద్వారా ప్రమాద శాతం హమాలీ చనిపోతే ఐదు లక్షల రూపాయలు సంక్షేమ బోర్డు ద్వారా ఇచ్చే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని వారికి ఈఎస్ఐ పీఎఫ్ సౌకర్యం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు అలాగే కార్మికులకు సొంతంగా ఇంటి స్థలాలు లేనటువంటి వారికి ఇంటి స్థలాలు కల్పించాలని గతంలో వైఎస్ఆర్సిపి ఇచ్చినటువంటి

2

వరుణ దేవుడు

(మొదటి పేజీ తరువాయి) వాన జాడలేక దీనికి తోడు భానుడు ఉగ్రరూపం చూపుతుండటంతో వర్షాకాలమైనా విచిత్రంగా ఎండలు మండిపోయాయి. దీంతో వేరుశనగ పంట ఎండు ముఖం పట్టడంతో పంట దిగుబడిపై తీవ్ర ప్రభావం చూపుతోంది. ఈ పరిస్థితి ఇంకొన్నాళ్ళు కొనసాగితే వేరుశనగ పంట పూర్తిగా ఎండిపోతుందని అన్నదాతలు ఆవేదన చెందుతున్నారు. వర్షాభావం కారణంగా ఈ ఏడాది కూడా నష్టాలు తప్పవా అని రైతులు భయాందోళనకు లోనవుతున్నారు. వేరుశనగ సాగుచేసిన రైతులు తీవ్రంగా నష్టపోయారు. ప్రభుత్వం నుంచి సాయం అందుతుందో లేదో తెలియక రైతులు సతమతమవుతున్నారు. పంట బీమాలో వేరుశనగ పంటను విస్మరించారు. పంట పండక ప్రభుత్వం నుంచి ఏ మాత్రం సహాయం అందకపోతే రైతులు పూర్తిగా నష్టపోతారు. మండలంలో వర్ష పాత నమోదును పరిశీలించి కరువు మండలంగా గుర్తించాలని, అదేవిధంగా వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి ఖరీఫ్ వేరుశనగ రైతులను ఆదుకోవాల్సిందిగా రైతులు కోరుకుంటున్నారు.

మహిళల పాత్ర అద్భుతం

విశాలాంధ్ర-తిరుపతి సిటీ: మహిళల సంఘటిత శక్తి ఏపీసీఎన్ఎఫ్ కార్యక్రమాన్ని ముందుకు తెసుకెళ్లడంలో క్రియాశీలక పాత్ర పోషిస్తోందని అన్నారు. మెక్సికో దేశంలో మాదిరి కాకుండా ఇక్కడి ప్రభుత్వం సన్న, చిన్నకారు రైతులకు మద్దతు నివ్వడం బాగా ఆకట్టుకొందని అన్నారు. అనంతరం యర్రావారిపాలెం మండలంలోని ఉదయ్ మాణిక్యం గ్రామంలో గ్రామ ఐక్య సంఘ ప్రతినిధులతో ముచ్చటించారు. రసాయన రైతుల్లో మార్పుకు దోహదం చేసే అంశాలను అడిగి తెలుసుకొన్నారు. అనంతరం బృంద సభ్యులు అదే గ్రామంలో సుధాకర్ అనే ప్రకృతి వ్యవసాయ రైతు మామిడి తోటలో వేసిన పీఎండీఎస్ (ప్రీ మాన్సూన్ డ్రై సోయింగ్), ఏటీఎం, డ్రాట్ ప్రూఫింగ్ మోడళ్లను సందర్శి ంచారు. ఆ తర్వాత అదే గ్రామంలో రసాయన పద్ధతిలో పండిస్తున్న సుబ్రమణ్యం మామిడి తోటను కూడా సంద ర్శించి ఫలితాలను అడిగి తెలుసుకొన్నారు. సాయంత్రం చిన్న గొట్టిగల్లు మండలంలోని చట్టేవారి పాలెం గ్రామంలో జి.సుబ్ర మణ్యం అనే రైతు వ్యవసాయ క్షేత్రం సందర్శించి ప్రకృతి వ్యవసాయ విధానంలో నిర్వహిస్తున్న ఏటీఎం, డ్రాట్ ప్రూఫింగ్ మోడళ్లను సంద ర్శించారు. అనంతరం ఇదే గ్రామంలో సరస్వతి ప్రకృతి వ్యవసాయ క్షేత్రంలో అయిదు అంతస్తుల నమూ నాను, ప్రీ మాన్సూన్ డ్రై సోయింగ్ విధానాన్ని కూడా పరిశీలించారు. కార్యక్రమంలో రైతు సాధికార సంస్థ సీనియర్ అధికారులు చంద్రశేఖర్, సురేష్ బాబు, స్మిత, రాజగోపాల్, సీనియర్ కన్సల్టెంట్ సురేంద్ర రెడ్డి, ప్రాంతీయ సాంకేతిక అధికారి రవిచంద్ర ప్రసాద్, ఏపీసీఎన్ఎఫ్ తిరుపతి జిల్లా ప్రాజెక్టు మేనేజర్ షణ్ముగం, అదనపు మేనేజర్ పట్టాభి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పుంగనూరు నుండి పోటీ చేస్తా

(మొదటి పేజీ తరువాయి) ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడి వంద రోజులు అవుతున్నా ఏ ఒక్క అభివృద్ధి కార్యక్ర మాన్ని చేపట్టలేదన్నారు. గత ప్రభుత్వం ప్రారంభించిన అభివృద్ధి పనులన్నీ ఎక్కడివక్కడ ఆగిపోవడం జరిగిందన్నారు. ఆ పనులన్నిటినీ కూటమీ ప్రభుత్వం పూర్తి చేసి ప్రజల పక్షాన నిలబడాలని కోరుతున్నాం అన్నారు. అధికారంలోకి రాకముందు ఎన్నికల సమయంలో కూటమి ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలు ఇంకనూ అములు కాలేదన్నారు. అంతే గాక మా ప్రభుత్వ హయాంలో పుంగనూరు ప్రాంతంలో పెప్పర్ కంపెనీ బస్సుల తయారీ పరిశ్రమను తీసుకుని రావడం జరిగిందని ఆ పరిశ్రమకు కూటమి ప్రభుత్వ నేతలు అడుగడుగున అడ్డంకులు సృష్టించి పరిశ్రమ వెనకకు పోయే విధంగా పనిచేస్తున్నారన్నారు. అలాంటి పనులు చేయకుండా కూటమి ప్రభుత్వం పరిశ్రమ ప్రతినిధులకు అండగా నిలబడి పరిశ్రమ పూర్తయ్యేలా చూడాలని తద్వారా అనేక అనుబంధ పరిశ్రమలు రావడం జరుగుతుందన్నారు. ఉపాధి, ఉద్యోగాలు వస్తాయన్నారు. ముఖ్యంగా పట్టణంలో గత ఐదేళ్ల కాలంలో ఎప్పుడూ నీటి సమస్య ఉండేది కాదన్నారు. ఈ ప్రభుత్వం వచ్చినాటి నుండి చాలా వార్డులలో నీటి సమస్య ఎక్కువై ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం అభివృద్ధి చేస్తే వారిని స్వయంగా అభినందించడం జరుగుతుందన్నారు. ఇప్పట్లో నియోజకవర్గ పునర్విభజన జరిగే అవకాశం లేదని, ఒకవేళ జరిగితే పుంగనూరు నియోజకవర్గం మాకు తల్లి లాంటిది కాబట్టి ఏ మండలాన్ని వదులుకునే ప్రసక్తే లేకుండా నేరుగా నేనే ఎమ్మెల్యేగా పోటీ చేయడం జరుగుతుందన్నారు. పార్లమెంట్ సమావేశాలు ముగిసిన వెంటనే పుంగనూరు పట్టణంలో వార్డు పర్యటన చేపట్టి ప్రజా సమస్యలు పరిష్కారం చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ హలీం, చిత్తూరు మాజీ ఎంపీ రెడ్డప్ప, వైసీపీ నేతలు కొండవీటి నాగభూషణం, వెంకటరెడ్డి, యాదవ్, భాస్కర్ రెడ్డి, ఆవుల అమరేంద్ర, ఫక్రుద్దీన్, షరీఫ్, రెడ్డప్ప, కృష్ణమూర్తి, చంద్రారెడ్డి, యాదవ్, కొత్తపల్లి చెంగారెడ్డి, రాజశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

(మొదటి పేజీ తరువాయి) పట్టాలకు ఇంటి స్థలాలు ఇంతవరకు చూపించలేదని వారికి అందరికీ ఇంటి స్థలాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు హమాలీలు పనిచేసేటువంటి స్థలంలో హమాలీ కార్మికులకు కనీస సౌకర్యాలు ఏర్పాటు చేసే విధంగా షాపులుతో మాట్లాడి సౌకర్యాలు ఏర్పాటు చేసే విధంగా చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు అలాగే తిరుపతి పట్టణంలో చిన్నచిన్న గుంతలు సమస్యల పైన స్పందించి ఆర్ఎంబి అధికారులు మున్సిపల్ అధికారులు గుంతల మరమ్మత్తులు చేపట్టాలని సాయంత్రం అవుతే డ్రగ్స్ యువకులు విపరీతంగా వాడుతూ ఉన్నారని వీటి పైన ఇంటెలిజెన్స్ నిఘా ఏర్పాటు చేసి డ్రగ్స్ అరికట్టవలసినటువంటి అవసరం ఉందని దీనివలన యువకులు ప్రజల్ని ఇబ్బంది పడుతూ ఉన్నారని ఆరోపించారు ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కె రాధాకృష్ణ నగర కార్యదర్శి జే విశ్వనాథ్ ఏ బాబు ఆర్ పార్థసారథి జె హరిదాసు ఏ వెంకటేష్ ఏ సురేష్ వై అనిల్ ఏం.బాబు ఎం. త్రిమూర్తి, డి.శేఖర్, కార్తీకు, సర్వనా, పాండ్యా, బక్కిరెడ్డి, అనిల్‌కుమార్, శివ, డి.శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

సత్యవేడులో 29న ఉచిత కంటి వైద్య శిబిరం

విశాలాంధ్ర- సత్యవేడు: సత్యవేడు పట్టణంలోని గాంధీ రోడ్డు మార్గంలో సన్ రైస్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ ప్రాంగణంలో సెప్టెంబర్ 29వ తేదీన ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్టు ముదిరాజ్ సేవా సంఘం మండల అధ్యక్షులు మురళి(కోళ్ల చిన్న) చెప్పారు. చెన్నై శంకర్ నేత్రాలయ వైద్య బృందం కంటి రోగులను పరీక్షించి ఉచితంగా మందులను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈ శిబిరంలో కంటి వైద్య నిపుణులు గుర్తించిన వారికి ఉచితంగా ఆపరేషన్ చేస్తారన్నారు .ఆపరేషన్కు ఎంపికైన వారిని చెన్నై శంకర్ నేత్రాలయ హాస్పిటల్ కి తీసుకెళ్లి కంటి లెన్స్ అమర్చడం జరుగుతుందన్నారు. ఇందుకుగాను ఆపరేషన్ చేయించుకునే వారికి ఉచిత భోజనం తోపాటు పాటు రవాణా సౌకర్యం కూడా ఉంటుందన్నారు. సెప్టెంబర్ 29వ తేదీన ఆదివారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం ఒక గంట వరకు సన్ రైస్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ ప్రాంగణంలో ఉచిత కంటి వైద్య శిబిరం జరుగుతుందన్నారు. శంకర్ నేత్రాలయ ఆధ్వర్యంలో మండల ముదిరాజ్ సేవా సంఘం సౌజన్యంతో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించినట్టు ఆయన వివరించారు. వైద్య శిబిరానికి వచ్చే రోగులు వారితో పాటు ఆధార్ కార్డు తప్పనిసరిగా తీసుకురా వాలన్నారు. చికిత్సకు వచ్చే రోగులకు తోడుగా సహాయకుల్ని తీసుకురావాల్సి ఉంటుంది అన్నారు. 40 సంవత్సరాలు పూర్తయిన వారు కంటి పరీక్షలు చేయించుకోవాలన్నారు. ఈ సదవకాశాన్ని మండలంలోని ప్రజలందరూ సద్వినియోగం చేసుకొని కంటి సమస్యల నుంచి బయటపడాలని ఆయన కోరారు.

23.2 కిలోల గంజాయి స్వాధీనం

- ముగ్గురు యువకులు అరెస్టు

విశాలాంధ్ర-తొట్టంబేడు: తొట్టంబేడు మండల పరిధిలో అక్రమంగా తరలిస్తున్న సుమారు రూ.20లక్షలు విలువ చేసే 23.2కిలోల గంజాయిని స్వాధీనం చేసుకుని ముగ్గురు యువకులను అరెస్టు చేసి రిమాండుకు పంపిన ఘటన ఆదివారం జరిగింది. బుచ్చినాయు డుకండ్రిగ సీఐ తిమ్మయ్య కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. ఆలత్తూరు క్రాస్ వద్ద వాహనాలను సాధారణ తనిఖీలు చేస్తుండగా ఒక స్కార్పియో వాహనం వచ్చింది. ఈ వాహనం తనిఖీ చేయగా అందులో సుమారు రూ.20లక్షలు విలువ చేసే 23.2కిలోల గంజాయి లభించింది. ఈ ఘటనలో అన్నమయ్య జిల్లాకు చెందిన మహబూబ్ బాషా, ఒఢిశాకు చెందిన క్షత్రియ, దిలీప్ చేతన్ ను అరెస్టు చేసి రిమాండుకు పంపారు.

ఎస్‌డబ్ల్యుఎఫ్ జెండా ఆవిష్కరణ

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు పట్టణంలోని ఆర్టీసీ డిపో అవరణలో ఎస్.డబ్ల్యు.ఎఫ్ 46 వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా ఎస్..డబ్ల్యు.ఎఫ్ జిల్లా అధ్యక్షులు మల్లికార్జున హాజరై జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్టీసీ కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఫెడరేషన్ ఎన్నో ఏళ్లుగా కార్మికుల పక్షాన నిలపడి పోరాటాలు చేశామన్నారు. అనంతరం ఫెడరేషన్ విశిష్టతను , ఐక్య పోరాటాల ఆవశ్యకతను వివరించారు. ఈ కార్యక్రమంలో గూడూరు డిపో సీనియర్ నాయకులు, శేషయ్య ,కమిటీ నాయకులు రఘు రామయ్య, రమణయ్య , గురవయ్య , సుబ్రమణ్యం , కృష్ణ , వెంకటేశ్వర్లు , సుబ్రమణ్యం , కిరణ్ , సురేంద్ర , వాసు , రాము, శ్రీధర్ ,గూడూరు పట్టణ సి. ఐ .టి.యు నాయకులు శ్రీనివాసులు ,ఎస్ సురేష్ , బి.వి రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆటోలో నుంచి జారిపడి ఒకరికి తీవ్ర గాయాలు

విశాలాంధ్ర - చంద్రగిరి: చంద్రగిరి మండలం మల్లయ్యపల్లి గ్రామానికి చెందిన చంద్రశేఖర్ రెడ్డి-45 ఆటో నుంచి జారి పడటంతో తీవ్ర రక్త గాయాలయ్యాయి. తిరుపతి లో ఓ ప్రైవేట్ లాడ్జ్ లో పనిచేస్తున్న చంద్రశేఖర్ రెడ్డి సోమవారం విధులు ముగించుకుని తిరుపతి నుండి మల్లయ్య పల్లెకు తిరిగు ప్రయాణంలో చంద్రగిరి హీరా కాలేజీ సమీపంలో ఆటోలో వెనక కూర్చొని ప్రయాణిస్తుండిన చంద్రశేఖర్ రెడ్డి కాలుజారి పడటంతో తీవ్ర రక్త గాయాలు అయ్యాయి. క్షతగాత్రుడిని స్థానికులు చికిత్స నిమిత్తం 108 వాహనంలో తిరుపతి రుయా ఆసుపత్రికి తరలించారు.

అదానీ ఫౌండేషన్‌చే వైద్య శిబిరం

విశాలాంధ్ర-చిల్లకూరు: అదానీ క్రిష్ణపట్నం పోర్టు లిమిటెడ్ యాజమాన్యం, తమ అదానీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సోమ వారం తమ్మినపట్నం మరియు గుమ్మళ్ళదిబ్బ గ్రామాలలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటుచేశారు. అదానీ ఫౌండేషన్ వైద్యాదికారి డాక్టర్ సుహర్షన్ రెడ్డి ఆధ్వర్యంలో పిల్లలు, పురు షులు, మహి ళలకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. తమ్మినపట్నం మరియు గుమ్మళ్ళదిబ్బ గ్రామాలకు చెం దిన 150 మందికి పైగా ఈ వైద్య శిబిరానికి వచ్చి వైద్య సేవ లు స్వీకరించారు. అదానీ క్రిష్ణ పట్నం పోర్టు లిమిటెడ్ యాజ మాన్యం కార్పొరేట్ సామాజిక భాధ్యత లో భాగంగా ఈ వైద్య శిబిరాన్ని నిర్వహించడం జరిగింది.

ప్రమాదవశాత్తు ట్రాక్టరు దగ్ధం

విశాలాంధ్ర-తొట్టంబేడు: ప్రమాదవశాత్తు ట్రాక్టరు ఆహుతైన ఘటన తొట్టంబేడు మండలం చియ్యావ రంలో ఆదివారం జరిగింది. బాధితుని కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నా యి. తొట్టంబేడు మండలం చియ్యావరం గ్రామానికి చెందిన వయ్యావూరి మాధవయ్య అనే రైతుకు ఓ ట్రాక్టరు ఉండేది. ఈ ట్రాక్టరుతో ఆయన పొలం దున్నాడు. ట్రాక్టరును పొలం వద్దే ఉంచి మధ్యాహ్న భోజనం కోసం ఇంటికి వెళ్లాడు. ఆ తరువాత ఏం జరిగిం దో కానీ... ఆయన తిరిగి వచ్చే సరికి ట్రాక్టరు అగ్నికి ఆహుతైంది. ట్రాక్టర్లో మంటలు వచ్చే సమయంలో ఆర్పడానికి చుట్టు పక్కల వారు ప్రయత్నించారు. అయినా ఫలితం లేక పోయింది. ప్రభుత్వం స్పందించి తనను ఆదుకోవాలని రైతు మాధవయ్య వేడుకుంటున్నాడు.

ఉత్తమ ఉపాధ్యాయులకు సత్కారం

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి: ఉత్తమ ఉపాధ్యాయులు గుమ్మడి మురళి, పెరిమిడి దేవేంద్రను సోమవారం శ్రీకాళహస్తి మాజీ శాసనసభ్యులు ఎస్సీవీనాయుడు సన్మానించారు. గుమ్మడి మురళి, పెరిమిడి దేవేంద్ర ఇటీవల ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందు కున్న సంగతి తెలిసిందే. ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం అందు కున్న సందర్భంగా వీరికి సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఎస్సీవీనాయుడు మాట్లాడుతూ... మట్టిలో మాణిక్యంలా పల్లెటూ రు నుంచి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం పొందిన వీరు ఎందరి కో ఆదర్శమని ఆయన కొనియాడారు. నేటి సమాజంలో విద్యా ర్థులను సత్ప్రవర్తులుగా తీర్చి దిద్దడానికి ప్రతి ఒక్క ఉపాధ్యాయుడు కృషి చేయాలని ఆకాంక్షించారు. ఇదే స్ఫూర్తితో ముందుకు సాగుతూ పేద పిల్లలకు గొప్ప విద్యవేత్తలుగా తీర్చిదిద్దుతామని సన్మాన గ్రహీతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ ఏరియా కార్యదర్శి జనమాల గురవయ్య, కొణతనేరి మాజీ సర్పంచ్ హరి బాబు నాయుడు, పట్టణ కార్యదర్శి రొద్దా గోపి, గజేంద్ర గూడల, ఏఐటీయూసీ నియోజక అధ్యక్షులు మురళి, బాబు, ఏఐఎస్ఎఫ్ నాయకులు మునిచందు, సురేష్, అభి, ఏఐవైఎఫ్ నాయకులు మునిరాజా తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మంత్రి సత్యకుమార్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి వై.స త్యకుమార్ యాదవ్ జన్మదిన వేడుకలు సోమవారం శ్రీకాళ హస్తిలో ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా పట్టణ శివారులో గల భరద్వాజతీర్థం వద్ద గల వృద్ధాశ్రమంలో వృద్ధులకు దుస్తులు, పండ్లు పంపిణీచేశారు. అదేవిధంగా ఇక్కడ అన్నదానం చేశారు. సత్యకుమార్ ఇలాంటి జన్మదినా లు మరెన్నో జరుపుకోవాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్య దర్శి కోలా ఆనంద్, జిల్లా కార్యదర్శి, అసెంబ్లీ కో - కన్వీనర్ మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి,ఎస్వీరమణ,జనసేన విజయ్ కుమార్, కొండేటి గోపాల్, మండల అధ్యక్షులు గరికపాటి రమేష్ బాబు, వేదం కృష్ణయ్య, జీవీ అమర్నాథ్, మద్దు వాసు యాదవ్, పుణ్యం డిల్లీ కుమార్ రెడ్డి,బొక్కసంకిరణ్ మణి, కన్నా వెంకటేశ్వర్లు, రవి ఆచారి, లింగాబత్తిన గోపాల్, ఇమ్మిడిశెట్టి మోహన్, సజ్జ హరీష్, జీ. పోలయ్య, నానీ, అబ్బుల్లా, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

పేద విద్యార్థికి చేయూత

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు పట్టణంలోని బాలాజీ నగర్ లోని ప్రగతి సేవా సంస్థ కార్యాలయంలో సోమవారం ప్రగతి సేవా సంస్థ ఆధ్వర్యంలో పేద విద్యార్థి చదువు కు పది వేల రూపాయలను అందచేశారు. ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షుడు కడివేటి చంద్ర శేఖర్ మాట్లాడుతూ వాకాడు మండలానికి చెందిన విద్యార్థి పనబాక శ్రీనాథ్ విద్యానగర్ లోని ఎన్.బి. కె.ఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో ఇంజనీరింగ్ మొదటి సంవత్సరం చదువుతున్నారన్నారు. ఇంట్లో పరిస్థితి లు బాగాలేక ఇంటి వద్దనే ఉంటున్నారన్నారు. ఈ విషయం తెలుసుకున్న ప్రగతి కుటుంబ సభ్యులు ముందుకు వచ్చి విద్యార్థికి సాయం అందించడం జరిగింద న్నారు. ప్రతి ఒక్కరూ సేవా దృక్ప ధాన్ని అలవరుచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు కడివేటి చంద్రశేఖర్ ,కార్యవర్గ సభ్యులు వాకాటి రామ్మోహన్ రావు,ఐటిఐ ప్రభాకర్ ,పోతిరెడ్డి పెంచలయ్య, పి. శ్రీనివాసులు , రామకృష్ణ, వెంకటేశ్వర్లు, కృష్ణారెడ్డి, విజయ్, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

వినాయకుని సేవలో బొజ్జల బృందమ్మ

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి తల్లి బొజ్జల బృందమ్మ సోమవారం వినాయ కుని సేవలో పాల్గొన్నారు. మొదట ఆమె వంకాయల సిద్దుల య్య ఆధ్వర్యంలో కుమార స్వామి తిప్ప ఏర్పాటు చేసిన వినా యకుని దర్శించుకున్నారు. ఉత్సవ కమిటీ సభ్యులు ఈమెకు ఘనంగా స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. అదేవి ధంగా బొజ్జల బృందమ్మను వారు దుశ్శాలువతో సన్మానించి... స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి డిఎస్పి మూర్తి టిడిపి సీనియర్ నేత రంగినేని చెంచయ్యనాయుడు, గంగుల పూడి హరి తదితరులు పాల్గొ న్నారు. ఇక పట్టణంలోని ఒక టవ వార్డు పరిధిలోని వీఎం పల్లెలో వెలసిన గంగమ్మ తల్లిని కూడా బొజ్జల బృందమ్మ దర్శించుకుని మొక్కులు తీర్చుకు న్నా రు. అనంతరం ఇక్కడే ఆమె అన్నదానం చేశారు. ఈ కార్యక్ర మంలో మల్లీశ్వరి, కూలి సన్నీ, కోబాకు లక్ష్మణ్, రామకృష్ణ, వెంకయ్యబాబు, సాయి చరణ్, దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

442వ నేత్రదాతగా చందనమూడి ఆదెమ్మ

విశాలాంధ్ర - సూళ్లూరుపేట : తిరుపతి జిల్లా సూళ్లూరుపేటకు చెందిన ఆచార్య భరద్వాజ సేవా సంస్థ వారి ఆధ్వర్యంలో జరుగు తున్న నేత్రదాన మహోద్యమంలో భాగంగా సూళ్లూ రుపేట, దావాది గుంట గ్రామం వాస్తవ్యులు. కీ.శే. చందనమూడి ఆదెమ్మ(లి (75సం .లు) మరణానం తరం వారి కార్నియాలను, వారి కుటుంబ సభ్యుల అంగీకారంతో సేక రించి చెన్నై శంకరనేత్రాలయ వారికి అందజే యడం జరిగింది. వీరు మరణించినా నేత్రదానం ద్వారా ఇద్దరు శరీ రాలలో జీవించేఉంటారు. ఆచార్య భరద్వాజ సేవా సంస్థ ఆధ్వర్యంలో జరుగుతున్న నేత్రదాన మహోద్యమంలో వీరు 442వ నేత్రదాత గా నిలిచారు అని ఆచార్య భరద్వాజ సేవా సంస్థ సభ్యులు ఎం.ఎం. చంద్రబాబు తెలిపారు.

జోరుగా సాగిన తేరువీధి వినాయకుని నిమజ్జనం

విశాలాంధ్ర - పుంగనూరు: పట్టణంలోని తేరు వీధి నందు శ్రీ వివేకానంద వినాయక సేవా సంఘం ఆధ్వర్యంలో గత 40 సంవత్సరాలు లాగానే ఈ సంవత్సరం కూడా భారీ వినాయక విగ్రహాన్ని వినాయక చవితి సందర్భంగా ఏర్పాటు చేయడం జరిగింది గత ఎనిమిది రోజులుగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి సోమవారం రోజున నిమజ్జనానికి స్వామివారిని తరలించడానికి ప్రత్యేక ఏర్పాట్లు చేయడం జరిగింది. అందులో భాగంగా స్వామివారి లడ్డును బహిరంగ వేలం నిర్వహించగా ఈ వేలంలో 31 వేల 116 రూపాయల కు చిత్తూరు జిల్లా రాయల్ పీపుల్స్ ఫ్రెంట్ యూత్ వింగ్ కన్వీనర్ పూల హేమంత్ రాయల్ పాడుకుని కైవసం చేసుకోవడం జరిగింది అనంతరం అంగ రంగ వైభవంగా యువత నడుమ పట్టణంలోని పు రా వీధులలో స్వామివారిని రథయాత్ర నిర్వహించి బాణ సంచులు పేలుస్తూ బళ్లారి డ్రమ్స్ నడుమ యువత కేరింతలతో నిమజ్జానికి తరలించడం జరిగింది ఈ సందర్భంగా హేమంత్ రాయల్ మాట్లాడుతూ స్వామి వారు లడ్డు బహిరంగ వేలంలో లడ్డును సొంతం చేసుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు స్వామివారి ఆశీస్సులు నాకు నిండుగా ఉండాలని ఆయనను కోరుకోవడం జరిగిందన్నారు.

ఘనంగా కలవగుంట భరత్ రెడ్డి జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-తొట్టంబేడు: ప్రముఖ సంఘ సేవకులు, జాతీయ వినియోగదారుల హక్కుల కమిషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, యువ నేత కలవగుంట భరత్ రెడ్డి జన్మదిన వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. కలవగుంట భరత్ రెడ్డి జన్మదినం పురస్కరించుకుని తొట్టంబేడు మండలం శివనాథపురంలో గల అమ్మ ఆశ్రమంలో అన్న దానం చేశారు. అంతకు మునుపు అక్కడ కేక్ కట్ చేసి వృద్ధులకు, అభిమా నులకు పంచి పెట్టారు. కలవగుంట భరత్ రెడ్డి ఇలాంటి జన్మదినాలు మరెన్నో జరుపుకోవాలని వారు ఆకాంక్షిం చారు. కాగా కలవగుంట భరత్ రెడ్డి జన్మదినం పురస్కరించుకుని తొట్టంబేడు మండలంలో ఆయన అభిమానులు ఫ్లెక్సీలు, కేక్ లకు బదులుగా పలు చోట్ల విద్యార్థులకు విద్యా సామాగ్రి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కలవగుంట భరత్ రెడ్డి మిత్ర బృందం పాల్గొన్నారు.

ఏఎం పురంలో ప్రారంభానికి నోచుకోని సచివాలయ భవనం

విశాలాంధ్ర- సత్యవేడు: సత్యవేడు మండలం అలిమేలు మంగాపురం గ్రామంలో నూతనంగా నిర్మించిన సచివాలయ భవనం ప్రారంభానికి నోచుకోలేక పోతోంది.పౌర సేవలను ప్రజల ముంగిట్లోకి తీసుకుపోవాలన్న ఉద్దేశంతో గత ప్రభుత్వం సచివాలయ వ్యవస్థకు శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగానే ప్రతి 2 వేల జనాభా ఒక గ్రామ సచివాలయాన్ని ఏర్పాటు చేసింది.ఈ నేపథ్యంలో మండ లంలో 17 గ్రామ సచివాలయాలు ఏర్పాటయ్యాయి.ఈ క్రమంలో సచివాలయ భవన నిర్మాణాలకు గత ప్రభుత్వ హయాంలో శ్రీకారం చుట్టడం జరిగింది.ఇందుకు అనుగుణంగా ఏఎం పురం గ్రామంలో గ్రామ సచివాలయ భవన నిర్మాణానికి 35 లక్ష రూపాయలు నిధులు మంజూరయ్యాయి.సచివాలయ భవన నిర్మాణ పనులను సంబంధిత గుత్తేదారుడు శ్రీనివాసులు రెడ్డి 2021లో చేపట్టారు. నిర్మాణంలో భాగంగా పునాది, గోడలు,అంతర్గత గదులు వంటి పనులు పూర్తయిన తర్వాత మొదటి అంతస్తు భవన నిర్మాణం కూడా పూర్తి చేయడం జరిగింది.దీంతోపాటు భవనం లోపల అడుగు టైల్స్ తో పటిష్టం చేయడం, విద్యుదీకరణ పనులు,నీటి సౌకర్యం తదితర పనులన్నీ పూర్తి చేశారు.భవన నిర్మాణ పనులు పూర్తయి ఏడాది గడుస్తున్న ఇంతవరకు ప్రారం భానికి నోచుకోలేదు. ప్రస్తుతం గ్రామ పంచాయతీ కార్యాల యం లోనే గ్రామ సచివాలయం కొనసాగుతోంది.ఇరుకైన గదుల్లోనే సచివాలయ కార్యకలా పాలు నిర్వహించే దుస్థితి నెలకొంటుంది. నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయ భవనానికి రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభోత్సవం చేయాల న్న ధ్యాస సంబంధిత అధికారుల్లో లోపించడంపై విమర్శలు వెల్లువెత్తుతు న్నాయి.అయితే ప్రస్తుతం కొత్త ప్రభుత్వం కొలువు తీరిన నేపథ్యంలో గ్రామ సచివాలయాల్లో మార్పులు ఉండొ చ్చని ప్రచారం జరుగుతుంది. అయితే దీనిపై ఇప్పటివరకు ప్రభుత్వం స్పష్టత ఇవ్వడంలో జాప్యం నెలకొంటోంది. సచివాలయాల్లో పనిచేస్తున్న కొంతమంది సిబ్బం దిని ఆయా మాతృ శాఖకు విలీనం చేసే అంశాన్ని ప్రభుత్వం పరిశీలిస్తు న్నట్లు తెలుస్తోంది.ఏది ఏమైనా దీనిపై సంబంధిత ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి ఏఎం పురం గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయ భవనాన్ని ప్రారంభో త్సవం చేయడానికి తగు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు పలువురు కోరుతున్నారు.

ఎయిడ్స్ రహిత సమాజాన్ని స్థాపిద్దాం

విశాలాంధ్ర-యర్రావారిపాళ్యం: విద్యార్థి దశ నుండే హెచ్ఐవి పైన, సుఖ వ్యాధుల పట్ల అవగాహన కలిగి ఉండాలని, హెచ్ఐవి ఎలా వస్తుంది, సురక్షితం కానీ లైంగిక సంబంధాల వల్ల వచ్చే వ్యాధుల గురించి, హెచ్ఐవి వచ్చినవారికి ఎలాంటి లక్షణాలు ఉంటాయి. ముఖ్యంగా విద్యార్థులు టాటూలు ఈ వయసులో వచ్చే ఆకర్షణలకు గురికాకుండా ఉండాలని కోర్ సంస్థ ప్రతినిధి తులసి విద్యార్థులకు వివరించారు. మండలంలోని ఆదర్శ పాఠశాల హాస్టల్‌లో ఉన్న విద్యార్థులతో ప్రిన్సిపల్ బి.టి శ్రీదేవి ఆధ్వర్యంలో కోర్ సంస్థ ఎన్జీవో వాళ్ళు "మీకు తెలుసా"హెచ్ఐవి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కోర్ సంస్థ ప్రతినిధి విజయలక్ష్మి మాట్లాడుతూ వ్యక్తిగత పరిశుభ్రత గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, వార్డెన్ శోభ, కోర్ సంస్థ ప్రతినిధులు తులసి, విజయలక్ష్మి పాల్గొన్నారు.

సాదు చిన్నాకు నివాళులర్పించిన కిలివేటి

విశాలాంధ్ర-నాయుడుపేట: నాయుడుపేట మున్సిపల్ కౌన్సిలర్ శాంతి చిన్నకుమారుడు చిన్నాకు సోమవారం సూళ్లూరుపేట మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య స్థానిక వైసీపీ నాయకులతో కలిసి నివాళులర్పించారు. చిన్నా అనారోగ్యంతో తిరుపతి రుయా ఆసుపత్రిలోచేరి చికిత్సలు పొందుతూ ఆదివారం మృతి చెందాడు. సమాచారం తెలుసుకున్న సూళ్లూరుపేట మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య నాయుడుపేట రాజగోపాల పురంలోని కౌన్సిలర్ సాదు శాంతి నివాసానికి చేరుకొని, చిన్నా మృతదేహానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. అనంతరం కౌన్సిలర్ సాధు శాంతి కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని ఆకాంక్షించారు. మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య వెంట వైసిపి మాజీ మండల కన్వీనర్ తంబిరెడ్డి సుబ్రహ్మణ్యంరెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ కటకం దీపిక, మున్సిపల్ కౌన్సిలర్లు పాలేటి నాగార్జున షేక్ షబ్బీర్ తదితరులు ఉన్నారు.

తెలుగుదేశం పార్టీ కార్యకర్త మరణం పట్ల సంతాపం తెలిపిన ఎమ్మెల్యే భానుప్రకాష్

విశాలాంధ్ర-పుత్తూరు టౌన్: పుత్తూరు మున్సిపాలిటీ 20వ వార్డు కళ్యాణపురం ఎస్టీ కాలనీ నందు మరణించిన తెలుగుదేశం పార్టీ సీనియర్ కార్యకర్త భీమయ్య మృతదేహానికి నగరి నియోజకవర్గ శాసనసభ్యులు గాలి భానుప్రకాష్ నివాళులర్పించారు. 1983 నుంచి తెలుగుదేశం పార్టీలో కొనసాగుతున్న భీమయ్య మరణం తెలుగుదేశం పార్టీకి తీరనిలోటని పేర్కొన్నారు. ఆయన వెంట పుత్తూరు పట్టణ టీడీపీ ప్రధానకార్యదర్శి ఎన్.ఎన్.ధనపాల్, ఐటీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి జి.గోపీనాథ్, యూనిట్ ఇంఛార్జ్ ఈశ్వర్ యాదవ్, టీడీపీ నాయకులు కనకయ్య, నాధముని, రమేష్, చిలకమ్మ తదితరులు ఉన్నారు.

విశ్రాంత ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

నగరి శాసనసభ్యులు గాలి భాను ప్రకాష్

విశాలాంధ్ర-పుత్తూరు టౌన్: విశ్రాంత ఉద్యోగుల సంఘ సభ్యుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని నగరి శాసనసభ్యులు గాలి భాను ప్రకాష్ హామీఇచ్చారు తనకు తన తండ్రి ఆశీస్సులతో పాటు, తండ్రి లాంటి విశ్రాంత ఉద్యోగుల ఆశీస్సులు లభించడం తన అదృష్టమని, విశ్రాంత ఉద్యోగులకు సంబంధించి వ్యక్తిగతమైన లేదా సంఘపరమైన సమస్యలకు తాను ఎప్పుడూ అందుబాటులో ఉంటానని నగరి శాసనసభ్యులు గాలి భాను ప్రకాష్ అన్నారు. పుత్తూరులోని రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల భవనంలో నగరి ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్‌కి విశ్రాంత ఉద్యోగుల సంఘ సభ్యులు, చెన్నైకు చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త శోభారాజు ఎమ్మెల్యేని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గాలి భాను ప్రకాష్ తన తండ్రి పుత్తూరు, నగరి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే గాలి ముద్దుకృష్ణమనాయుడు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో చెన్నైకి చెందిన పారిశ్రామికవేత్త శోభా రాజు పుత్తూరులోని రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంతి ఉద్యోగుల భవన నిర్మాణానికి రూ.6 లక్షలు విరాళంగా అందించారు. ఈ కార్యక్రమంలో భవనంలో ఏర్పాటు చేసిన శోభా రాజు అమ్మమ్మ, తాతయ్య, తల్లి దండ్రుల,వారి దంపతుల ఫోటోలను నగరి ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం, పుత్తూరు గౌరవాధ్యక్షులు గుణశేఖర్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం రాష్ట్ర సహాధ్యక్షులు యుగంధర్ రాజు విశ్రాంత ఉద్యోగుల సమస్యలపై ఎమ్మెల్యేకి మెమోరాండం సమర్పించారు. రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం పుత్తూరు శాఖ అధ్యక్షులు భాస్కర్ రాజు మాట్లాడుతూ 2007 సంవత్సరంలో కీర్తిశేషులు అప్పటి నగరి ఎమ్మెల్యే గాలి ముద్దుకృష్ణమనాయుడు పుత్తూరు కార్వేటి నగరం రోడ్డులో రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల భవనం నిర్మాణానికి భూమి పూజ చేయగా నేడు భవన నిర్మాణం పూర్తయిన తర్వాత ఆ కార్యక్రమంలో వారి కుమారుడు ప్రస్తుత ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ పాల్గొనడం అభినందనీయమని, విశ్రాంత ఉద్యోగులకు అండగా ఉంటానని ఎమ్మెల్యే హామీ ఇవ్వడం సంతోషకరమైన విషయమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సంఘం పుత్తూరు శాఖ కార్యదర్శి కుప్పయ్య, సభ్యులు రామచంద్ర రాజు, మురళి, బాలసుబ్రమణ్యం, తదితరులు పాల్గొన్నారు.

దళిత భార్యాభర్తల పై అగ్రకులస్తులు దాడి

విశాలాంధ్ర-గంగవరం: దళిత భార్యాభర్తలపై అగ్రకులానికి చెందిన వారు దాడి చేసిన సంఘటన మండల కేంద్రంలో సాయి బాలాజీ వీధిలో ఆలస్యంగా వెలుగు చూసింది. బాధితులు గురురాజా, ఇతని భార్య రత్నమ్మ తెలిపిన వివరాల మేరకు తాము కూలీ నాలి చేసుకుని సాయి బాలాజీ వీధి సమీపంలో ఉన్న సుబ్బరాయప్పకుంట వద్ద నివాసముంటు న్నామని తెలిపారు. అదే ప్రాంతంలో అగ్ర కులానికి చెందిన సుబ్రహ్మణ్యం నాయుడు పోలీస్ కుటుంబం నివసిస్తున్నారని తెలిపారు. ఆ కుటుంబం వారు ప్రభుత్వ భూములో కారు పార్కింగ్ చేసుకోవడానికి ఒక రేకుల షెడ్డు నిర్మించారని, వారి కారు పక్కలోనే తమకు సంబంధించిన స్కూటర్ను చాలా రోజుల నుండి అక్కడే పార్కింగ్ చేసేవారమని పేర్కొన్నారు. ఈనెల 13వ తేదీ తాము స్కూటర్ పెట్టిన విషయాన్ని గమనించిన పోలీస్ సుబ్రమణ్యం నాయుడు కుమారుడు నవీన్ తమ స్కూటర్ను షెడ్డులో నుండి పక్కకి ఈడ్చి పడేశాడు దాన్ని గమనించిన తన భర్త గురు రాజా ఏం నవీన్ మా స్కూటర్ని పక్కకు పడేసింది ఎందుకని అడుగుతుండగానే విచక్షణారహితంగా దాడి చేసి కొట్టి, చొక్కా చింపి, కులం పేరుతో దూషిస్తుండగా గొడవ తెలుసుకొని అడగడానికి వెళ్లిన తనను కూడా సుబ్రమణ్యం నాయుడు భార్య సులోచన, కుమార్తె భాను కలిసి కిందపడేసి కొట్టారని బాధితురాలు రత్నమ్మ ఆరోపించారు. అంతటితో ఆగకుండా నవీన్ తనకు బెంగళూరులో రౌడీలు ఉన్నారని వారిని పిలిపించి మీ అంతు చూస్తామని, మా నాన్న పోలీస్, తప్పుడు కేసులు పెట్టి జైల్లో పెట్టిస్తామని, ఇక్కడ ఎలా బ్రతుకుతారో మీఅంతు చూస్తానని సవాల్ చేయడంతో భయంగా ఉందని కంటతడి పెట్టారు. జరిగిన దాడిపై అదే రోజు గంగవరం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశామని ఇంతవరకు విచారణ కూడా జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. వారి నుండి తమకు ప్రాణ నష్టం కలిగే ప్రమాదం ఉందని రక్షణ కల్పించాలని కోరారు.

రెండు గ్రామాల మధ్య ఘర్షణలు

- ఇద్దరికి గాయాలు.. పలువురుపై కేసు నమోదు చేసిన పోలీసులు

- కల్లూరులో పోలీస్ పికెట్

విశాలాంధ్ర-దొరవారి సత్రం: దొరవారి సత్రం మండల పరిధిలోని కల్లూరు, కల్లూరు కండిగ గ్రామాల్లోని వారికి ఆదివారం రాత్రి జరిగిన ఘర్షణలలో పలువురికి గాయాలు చోటుచేసుకున్నాయి. ఉపాధి హామీ పథకంపై వచ్చిన వివాదాలు తారాస్థాయికి చేరి ఒకరిపై ఒకరు దాడులు చేసుకున్నారు. కల్లూరు గ్రామానికి చెందిన ఓ వర్గానికి తీవ్ర గాయాలు చోటుచేసుకున్నాయి. ఈ రెండు గ్రామాల్లో ఘర్షణలో చోటు చేసుకుంటున్న విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని ఇరు వర్గాలను అదుపులోకి తీసుకున్నారు. అనంతరం ఇరు వర్గాలను సర్ది పెట్టి అక్కడ నుండి ఘర్షణకు కారకులైన వారిపై కేసులు నమోదు చేసినట్లు నాయుడుపేట రూరల్ సిఐ సంగమేశ్వర రావు తెలిపారు. వీరితోపాటు డివి సత్రం ఎస్సై అజయ్ కుమార్ కూడా ఉన్నారు. రెండు రోజుల నుండి కల్లూరు కల్లూరు, కండ్రిగ గ్రామాలలో పోలీసు పికెటు ఏర్పాటు చేశారు. ఎవరు కూడా వివాదాస్పదమైన మాటలు, చర్చలు, గుంపులు గుంపులుగా ఉండకుండా ఎస్సై అజయ్ కుమార్ ప్రత్యేక చర్యలు చేపట్టాడు. ఇకపై ఎవరైనా గొడవలకు పాల్పడితే కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

వినాయక ఉత్సవానికి వెళ్లి తిరిగిరాని లోకాలకు

విశాలాంధ్ర-బాలాయపల్లి: మండలంలోని పిగిలాం గ్రామానికి చెందిన కందలి మహేష్(15) అనే బాలుడు మృతితో గ్రామంలో విషాద చాయాలు అలుముకున్నాయి. స్థానికుల కథనం మేరకు పిగిలాం గ్రామానికి చెందిన కందలి శ్రీను, భార్గవిల దంపతులకు ఇద్దరు పిల్లలు కాగా భార్య భర్తలు కష్టపడి ఇద్దరు పిల్లలను చదివించుకుంటున్నారు. మహేష్ వెంకటగిరిలోని రామకృష్ణ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్లో ఎనిమిదవ తరగతి చదువుతుండగా కుమార్తె వికాస్‌శ్రీ 4వ తరగతి చదువుతోంది. పిల్లలిద్దరు వినాయక చవితి ఉత్సవాలుకు వారి మేనత్త ఇంటికి వెళ్లారు. ఆదివారం రాత్రి మనుబోలు బి సి కాలనీ లో జరిగిన మందు పేలుళ్ల ఘటనలో మహేష్ తీవ్రంగా గాయపడ్డాడు. వైద్యం కోసం నెల్లూరుకు తరలించగా పరిస్థితి విషమించడంతో మెరుగైన వైద్యం కోసం చెన్నైకు తరలిస్తుండగా మార్గమధ్యంలో నాయుడుపేట వద్ద మృతి చెందాడు. వినాయక ఉత్సవాలుకు సంతోషంగా వెళ్లిన మహేష్ శవమై తిరిగి రావడంతో గ్రామంలో విషాదచాయలు అలుముకున్నాయి. ఎంతో భవిష్యత్ ఉన్న మహేష్ మృతి చెందడంతో కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరు గా విలపిస్తున్నారు.

అనధికార హాకర్ లైసెన్సులు తొలగింపు

విశాలాంధ్ర-తిరుమల కల్చర్: తిరుమలలో అనాధికారికంగా తట్టలు పెట్టుకుని వ్యాపారాలు చేస్తూ భక్తులను స్థానిక వ్యాపారస్తులను ఇబ్బంది పెడుతున్న వారిని టిటిడి పంచాయతీ రెవెన్యూతో పాటు టీటీడీ విజిలెన్స్ అధికారులు దగ్గరుండి వారిని ఖాళీ చేయించారు. గత రెండు రోజులుగా తట్టలపై వివాదం జరుగుతుంది. దీనితో టిటిడి అధికారులు ఈ విషయంపై స్పందించి అనాధికార తట్టలను తొలగించాలని ఆదేశాలు జారీ చేయడంతో టిటిడి రెవెన్యూ విభాగం ఏఈఓ భాస్కర్ నారాయణ చౌదరి విజిలెన్స్ సెక్యూరిటీతో కలిసి తొలగించారు.

తడ గవర్నమెంట్ ఐటిఐలో జాబ్ మేళా

విశాలాంధ్ర-తిరుపతి సిటీ: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, ఎంప్లాయ్మెంట్ ఎక్స్చేంజ్, సీడ్ఆఫ్, డీఆర్డీఏ సంయుక్త ఆధ్వర్యంలో తడలోని గవర్నమెంట్ ఐటీఐ కళాశాలలో 19వ తేదీ జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి ఆర్ లోకనాథం సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. డైకిన్, వేర్మెరియన్ రిహబ్ ప్రైవేట్ లిమిటెడ్, ఎయిర్టెల్ పేమెంట్ బ్యాంక్, అమెజాన్ వేర్హౌస్ కంపెనీలలో ఉద్యోగాల కోసం ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. పదో తరగతి, ఇంటర్మీడియట్, ఐటీఐ, డిప్లమా, బీటెక్, ఏదైనా డిగ్రీలో ఉత్తీర్ణత సాధించిన వారు ఇందు కు అర్హులని తెలిపారు. ఇంటర్వ్యూలకు హాజరయ్యే వారు ఆధార్ కార్డు జిరాక్స్, విద్యార్హత సర్టిఫికెట్ల జిరాక్స్, బయోడేటా ఫామ్ తీసుకురావాలని సూచించారు. ముందుగా https://Skill universe.apssdc.in వెబ్‌సైట్‌లో రిజిస్టర్ చేసుకుని అడ్మిట్ కార్డుతో జాబ్ మేళాకు హాజరవ్వాలని తెలిపారు. వివరాలకు 91544 49677ను సంప్రదించాలని సూచించారు.

ఘనంగా మిలాద్-ఉన్-నబీ వేడుకలు

విశాలాంధ్ర-చౌడేపల్లి: మండలంలోని పలు ప్రాంతాల్లో మిలాద్ ఉన్ నబీ వేడుకలను ఘనంగా నిర్వహించారు దుర్గ సముద్రం పంచాయతీ దాదేపల్లిలో ముస్లిం సోదరులు మహమ్మద్ ప్రవక్త పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు గ్రామంలో ర్యాలీగా వచ్చి మసీదులు దర్గాల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు ఊరంతా స్వీట్లు పంచిపెట్టుకున్నారు అదేవిధంగా మండలంలోని కోటూరు బూటకపల్లి ఖాన్ సాబ్ మిట్ట లద్దిగాం తదితర ప్రాంతాల్లో ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు

సింగిల్ విండో మాజీ చైర్మన్ ఆకస్మిక మరణం

విశాలాంధ్ర - సోమల: సోమల మండలం సోమల సింగిల్ విండో మాజీ అధ్యక్షుడు మొగిలప్ప గారి శ్రీనివాసులు సోమవారం అనారోగ్యంతో మృతి చెందారు. ఈయన సింగిల్ విండో అధ్యక్షుడుగా పని చేసి నపుడు రైతులు అనేక సహాయ సహకారాలు అందించారు. పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కుటుంబం కు అత్యంత సన్నిహితంగా ఉన్నారు. ఈయన భార్య ముని రంగమ్మ కూడా సోమల గ్రామ సర్పంచ్ పదవిని పొందారు. గ్రామాల్లో పర్యటించి గ్రామ సమస్యలు నుపరిష్కరించి ప్రజల మన్ననలను పొందారు. గ్రామాల్లో మంచి పేరు ను సాధించారు. ఈయన మరణ వార్త విన్న మాజీ మంత్రి పుంగనూరు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి భార్య స్వర్ణలత పార్థివ దేహాన్ని సందర్శించి ఘనంగా నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులు పరామర్శించారు. వైఎస్సార్ రాష్ట్ర కార్యదర్శి పెద్దిరెడ్డి, వాసు దేవ కుమార్, అమస మోహన్, వైఎస్సార్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

కాణిపాకంలో ఘనంగా త్రిశూల స్నానం

విశాలాంధ్ర-చిత్తూరు: కాణిపాకం వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం నవరాత్రి బ్రహ్మోత్సవాలు చివరి రోజు యాగశాల నందు ప్రత్యేక పూజలు చేసి పూర్ణాహుతి వసంతోత్సవం నిర్వహించారు. తరువాత స్వామివారి ఉత్సవమూర్తులను పురవీధుల్లో ఊరేగించారు. అనంతరం ఆలయం నందు పుష్కరిణి నందు వైభవంగా త్రిశూల స్నానం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు డాక్టర్ కలికిరి మురళీమోహన్ దేవస్థానం ఈవో గురు ప్రసాద్ స్థానిక సర్పంచ్ శాంతి సాగర్ రెడ్డి, దేవస్థానం మాజీ చైర్మన్ మణి నాయుడు, స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ముక్కంటి సేవలో గుంటూరు డీఈవో

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: గుంటూరు జిల్లా విద్యాశాఖ అధికారి పి. శైలజ సోమవారం జ్ఞాన ప్రసూనాంబిక సమేత శ్రీకాళహస్తీశ్వరుని దర్శించుకున్నారు. కుటుంబ సమేతంగా విచ్చేసిన ఆమెకు ఆలయ అధికారులు దక్షిణ గోపురం వద్ద స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం మృత్యుంజయ స్వామి సన్నిధిలో ఆలయ పండితులు ఆశీర్వచనం ఇచ్చారు. స్వామి అమ్మవార్ల జ్ఞాపిక, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కేవీ ప్రశాంత్, ఆలయ అధికారులు పాల్గొన్నారు.

విద్యార్థులు నైపుణ్యాలను మెరుగుపరచుకోవాలి

ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ పిలుపు

విశాలాంధ్ర-చిత్తూరు: విద్యార్థులు తమ నైపుణ్యాలను మెరుగు పరుచుకోవాలని ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ తెలిపారు. సోమవారం స్థానిక ఆర్ఎల్ఎన్ కళ్యాణ మండపంలో జరిగిన విజయం సైన్స్ అండ్ ఆర్ట్స్ డిగ్రీ కళాశాల 21వ వార్షికోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. విద్య కేవలం విద్యార్థులకు ఉద్యోగాన్ని సాధించేవిగా మాత్రమే కాకుండా, సమాజ హితానికి ఉపయోగ పడేలా ఉండాలన్నారు. రచయిత, వ్యక్తిత్వ వికాస నిపుణులు ఆకెళ్ళ రాఘవేంద్ర మాట్లాడుతూ చదువు ద్వారా విద్యార్థులు తమలోని నైపుణ్యాలను మెరుగు పరచుకొని తమ తల్లి తండ్రుల ఆకాంక్షలను నెరవేర్చాలని, ఆధునిక పోటీ ప్రపంచంలో ఉన్నత స్థాయికి చేరు కోవాలని తెలిపారు. విజయం విద్యా సంస్థల అధినేత తేజోమూర్తి మాట్లాడుతూ విద్యార్థులు అన్ని రంగాలలో విజయం సాధించడానికి అవసరమైన నైపుణ్యాలను, వనరులను అందించడంలో విజయం విద్యా సంస్థలు ఎల్లప్పుడు ప్రథమస్థానంలో ఉంటాయన్నారు. 25 సంవత్సరాల క్రితం చిన్న స్టడీ సర్కిల్‌గా ప్రారంభమైన తమ విజయం విద్యాసంస్థల ప్రస్థానం, నేడు విద్యారంగంలో పలు విభాగాలకు విస్తరింపచేయడం సంతోషాన్నిస్తోందన్నారు. తమను అన్ని విభాగాలలో ప్రోత్సహిస్తున్న ప్రతి ఒక్కరికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. అంతకు ముందు విజయం విద్య సంస్థల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ ఎం.శైలజామూర్తి కళాశాల వార్షిక నివేదికను చదివి వినిపించారు. అకడమిక్ విభాగంలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు పొందిన, క్రీడలలో ఉత్తమ ప్రతిభ చాటిన విజేతలకు బహుమతుల ప్రదానం చేసారు. చివరిగా విద్యార్థులు ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరించాయి. ఈ కార్యక్రమంలో విజయం సైన్స్ అండ్ ఆర్ట్స్ డిగ్రీ కళాశాల కో-ఆర్డినేటర్ రాజేంద్రనాయుడు, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ దేవేంద్ర, పి ఆర్ఓలు రమేష్, సెంథిల్‌తోపాటు విద్యార్థులు పాల్గొన్నారు.

పేదవిద్యార్థులకు ఆర్థిక చేయూత

విశాలాంధ్ర-కోట: కోటలోని శ్రీ సీతారామ ధార్మిక సేవా సంస్థ ఆధ్వర్యంలో శ్రీ సరస్వతీ కటాక్షం పేరుతో దాతల దాతృత్వంతో ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలలోని 10 మంది విద్యార్థు లకు 30 వేల రూపాయలను సోమవారం మండల కేంద్రం లోని శ్రీ లక్ష్మమ్మ గిరిజన కాలనీలో గల శ్రీ ప్రసన్న వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో సంస్థ ప్రతినిధి దీవి అనంతబాబు, శ్రీషిరిడీ సాయి అక్షయ సేవాసమితి చైర్మన్ అల్లం రమణయ్య, దాతల చేతుల మీదుగా అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్థిక వెనుకపాటుతో ఇబ్బందులు పడుతున్న పది కుటుంబాలలోని విద్యార్థులను ఆదుకునేందుకు దాతలు ఒక్కొక్కరికి మూడువేల రూపాయలు చొప్పున ఆర్థిక సాయం అందజేయడం ఎంతో అభినందనీయమన్నారు. అనంతరం సంస్థ ప్రతినిధి దీవి అనంతబాబు మాట్లాడుతూ దాతల సహకారంతో ఇటువంటి మంచి కార్యక్రమాలు చేయడానికి తమ సంస్థ ప్రతినిధులు సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్ర మంలో సుధీర్ శర్మ, శేషాద్రి శర్మ, చంద్రమౌళీశ్వర శర్మ, నందు, శివకుమార్ శర్మ, సంస్థ ప్రతినిధులు నరేష్ శర్మ, సాయిబాబు, యుగంధర్, రూపేష్ కుమార్ శర్మ, దీవి మురళీ కృష్ణ, శ్రీనివాస్, పవన్ శర్మ, శివ తదితరులు పాల్గొన్నారు.

లాడ్జి యజమానులు నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు

విశాలాంధ్ర-తిరుపతి క్రైమ్: లాడ్జి యజమానులు తప్పని సరిగా పోలీస్ శాఖ నిబం ధనలను పాటించాలని లాడ్జ్ యజమానులకు ఈస్ట్ ఎస్ఐ నాగేంద్రబాబు తెలియజేశా రు. సోమవారం సాయం త్రం పెద్ద కాపు వీధి నందు లాడ్జి తనిఖీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఎస్ఐ. నాగేంద్ర బాబు మాట్లాడుతూ రూము లు అద్దెకిచ్చేటప్పుడు తప్పని సరిగా అద్దెకి తీసుకునే టువంటి వ్యక్తికి సంబం ధించి ఆధార్ కార్డు అడ్రస్సు, ఉండేలా చూసుకోవడంతో పాటు వారి యొక్క ఫోన్ నెంబరు తప్పనిసరిగా ఉండాలన్నారు. అసాంఘిక కార్యక్రమాలు నిర్వహించరాదన్నారు. లాడ్జి నందు తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాల న్నారు. అనుమానస్పద వ్యక్తులు ఉంటే సమాచారం అందించాలని కోరారు. అలాగే ఇతర ప్రాంతాల నుంచి ఇక్కడికి వస్తూ ఉంటారని వారిని కూడా మోసం చేయడం లాంటివి చేయరాదన్నారు. లాడ్జిలు నందు వ్యభిచారం లాంటి చేయిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడంతో పాటు అలాంటి లాడ్జిలను సీజ్ చేయడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయం అమలులో మహిళలదే ప్రధాన పాత్ర

విశాలాంధ్ర-యర్రావారిపాళ్యం: ప్రకృతి వ్యవసాయ అమలులో మహిళల పాత్ర అద్భుతం అని మెక్సికో ప్రతినిధులు ప్రశంసించారు. సోమవారం మండలంలోని ఉదయమాణిక్యం గ్రామంలో మెక్సికో ఏరియా డైరెక్టర్ డియాజ్ మరియా నేటివిటీ నేతృత్వంలో మెక్సికో బృంద సభ్యులు పర్యటించారు. ఉదయమాణిక్యం గ్రామంలోని గ్రామ ఐక్య ప్రతినిధులతో ముచ్చటించారు. పల్లెలు సస్యశ్యామలంగా ఉన్నాయంటే దానికి కారణం వ్యవసాయం అని, ప్రకృతి వ్యవసాయం లేదా ప్రకృతి సేద్యం గత కొంత కాలంగా ప్రాచుర్యం సంపాదించింది. రసాయన సేద్యంతో నష్టపోయిన రైతులు ఎక్కువ మంది ప్రకృతి వ్యవసాయం పట్ల మొగ్గు చూపుతున్నారని, అతి తక్కువ ఖర్చుతో గో- ఆధారిత సహజ ఎరువులు, వాటి మిశ్రమాలతో, ప్రకృతిలో సహజంగా దొరికే వనరులతో కషాయాలు, నూనెలు తయారు చేసుకుని, భూసారాన్ని పెంచుకుంటూ, చీడపీడల్ని నివారించుకుంటూ అధిక దిగుబడులతో పాటు పర్యావరణాన్ని కాపాడుకుంటూ అందరికీ నాణ్యమైన రసాయన రహిత ఆహారాన్ని అందించడానికి ప్రకృతి వ్యవసాయం తోడ్పడుతుందని మహిళా ప్రతినిధులు తెలియజేశారు. మెక్సికో బృందం ప్రకృతి వ్యవసాయానికి మరియు సేంద్రీయ వ్యవసాయానికి ఉన్న వ్యత్యాసం ఏమని అడగగా, సేంద్రీయ పద్ధతులలో కొన్ని సేంద్రియ మరియు జీవ ఉత్పత్తులను బయట నుంచి కొనుగోలు చేసి వాడతారు మరియు అవసరాన్ని అనుసరించి కొన్ని ప్రకృతి ఖనిజాల నుంచి పోషకాలు వాడి భూసారాన్ని సరిచేస్తారు. ప్రకృతి వ్యవసాయంలో పూర్తిగా ప్రకృతి సహజ ఎరువులు, సహజ కషాయాలు, గోఆధారిత సహజ తయారీలు (ఆవు పేడ, గోమూత్రం) మాత్రమే వాడి, బయట నుంచి జీవసంబంధమైన మందులు కానీ, సేంద్రీయ ఉత్పత్తులు కానీ కొనుగోలు చేయకుండా సేద్యం చేయాలని మహిళా ప్రతినిధులు వివరించారు. మెక్సికో బృందం రసాయన రైతులను ప్రకృతి వ్యవసాయం చేసేలా మార్చడానికి ఎలాంటి చర్యలు తీసుకోవాలో అలాగే ప్రకృతి వ్యవసాయంలో ప్రధాన సూత్రాలను మహిళా ప్రతినిధులను అడిగి తెలుసుకున్నారు.

అభిషేక ప్రియుడికి విశేష పూజలు

విశాలాంధ్ర-చౌడేపల్లి: స్థానిక మృత్యుం జయశ్వర స్వామి ఆలయంలో అభిషేక ప్రియుడు పరమశివుడికి విశేష పూజలు నిర్వహించారు సోమవారం ఉదయాన్నే ఆలయ ప్రధాన అర్చకులు రాజశేఖర్ దీక్షితులు కుమారస్వామి మహేష్ స్వాముల ఆధ్వర్యంలో స్వామి వారికి అభిషేకాలు అర్చనలు అలంకరణ చేశారు వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన భక్తులు స్వామివారికి ముడుపులు చెల్లించి పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. నిర్వాహకులు పవిత్ర తీర్థప్రసాదాలు అందించారు.

గ్లాస్ ఆటో బోల్తా.. ఇద్దరికి తీవ్ర గాయాలు

విశాలాంధ్ర-చిల్లకూరు: జాతీయ రహదారిపై సోమవారం కోట అడ్డ రోడ్డు వద్ద, నెల్లూరు నుండి నాయుడుపేట వైపు గ్లాసు ఓవర్ లోడుతో ప్రయాణిస్తున్న అశోక్ లేలాండ్ దోస్తు మినీ లారీకి అకస్మాత్తుగా ఎడమవైపు టైరు పంచరు కావడంతో డివైడరు ను డీకోట్టిన ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదం లో ఇద్దరు వ్యక్తుల కు తీవ్ర గాయాలయ్యాయి. అంబులెన్స్‌లో చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. చిల్లకూరు పోలీసువారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. నెల్లూరు నవాబుపేటకు చెందిన మిని లారి దోస్తు డ్రైవర్ స్వల్ప గాయాలతో ప్రమాదం నుండి బైటపడ్డాడు.

ఎస్‌బిఎస్‌విఎస్ ఆలయంలో భక్తులకు అందుబాటులో శ్రీవారి లడ్డూలు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీ దేవి భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి(ఎస్‌బిఎస్‌విఎస్) వారి ఆలయం తొండమానపురం తిరుమల శ్రీవారి లడ్డూలు అందుబాటులో ఉంచారు. తొండమానుపురం నందు గల శ్రీ దేవి భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి వారి ఆలయం నందు తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారి లడ్డూలు ప్రతి వారానికి ఒక్కసారి, ఒక రోజు మాత్రమే 250 నుండి 500 లడ్డులు టీటీడీ వారు భక్తులకి అందుబాటులోకీ తీసుకొని వచ్చారు. కావలసిన వారు ఆలయం నందు తీసుకోవచ్చని భక్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తొండమాన్‌పురం ఎస్‌బిఎస్‌విఎస్ ఆలయ ఇన్‌స్పెక్టర్ పి.రవికుమార్ రెడ్డి తెలిపారు.

రాస్ ఉచిత కంటి వైద్య శిబిరం విజయవంతం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: రాష్ట్రీయ సేవా సమితి, రాస్ మహిళా భారతి ప్రోగ్రాము, పాపా నాయుడుపేట శాఖ, నవజీవన్ చారిటబుల్ ట్రస్ట్ సౌజన్యంతో ఏర్పేడు మండలం, వికృతమాల గ్రామం సచివాలయం నందు సోమవారం నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరం విజయవంతమైంది. ఈ వైద్య శిబిరానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ప్రాజెక్టు ఆఫీసర్ సి.బాలాజీ రెడ్డి మాట్లాడుతూ రాస్ జరిగే కార్యక్రమాలు అయిన కుటుంబ సలహో కేంద్రము, రైతులకు రైతులకు ఉపయోగపడే కార్యక్రమాలు గురించి చేతివృత్తుల కార్యక్రమాలు, చిన్నపిల్లలకు ఉపయోగపడే కార్యక్రమాలు, వయోవృద్ధ ఆశ్రమాలు, వాటిని నిర్వహిస్తూ సమాజంలో ఆర్థికసాధికారత సాధించడానికి మహిళా సంఘాల కార్యక్రమాన్ని గత 35 సంవత్సరాలుగా రాస్ సంస్థ నిర్వహిస్తుందని గ్రామీణ ప్రాంతాలలో ఆరోగ్య పరిస్థితిని మెరుగుపరచడానికి అవసరమైన శిబిరాలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అందులో భాగంగా ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నదని, ఇందులో శుక్ల పరీక్ష, కంటి నుండి నీరు కారడం, కంటి దురద అవసరమైన వారికి మందులు, కంటికి శాస్త్ర చికిత్స ఉచితంగా చేయడం జరుగుతుందని తెలియజేశారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎక్స్ సర్పంచ్ హేమాక్షి రాయల్వారు మాట్లాడుతూ ప్రస్తుతం కంటి చూపు కోల్పోవడం చిన్నపిల్లల నుండి పెద్దల వరకు అధికంగా ఉంది అని దీనికి కారణం మొబైల్లో, కంప్యూటర్లు, టీవీలు వాటిని కంటిన్యూగా వినియోగించడం వల్ల కంటి చూపు మందగిస్తావుందని తెలియజేశారు. వీటిని తగ్గించుకుంటే కంటి సమస్యలు తగ్గుతాయని అన్నారు. నవజీవన్ కంటి ఆసుపత్రి లీల కుమారి కంటి వైద్యనిపుణులు మాట్లాడుతూ కంటి చూపును పెంచుకోవడానికి ఆకుకూరలు, పాలు, కోడిగుడ్లు క్యారెట్, బీట్రూట్, చేపలను వంటి పదార్థాలు తీసుకుంటే" ఏ "విటమిన్ లభిస్తుందని దీనివల్ల కంటి చూపు మెరుగవుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో 150 మంది పరీక్షలు చేయించుకోగా అందులో 45 మంది శాస్త్ర చికిత్సకు ఎంపిక చేశారు. వీరికి ఉచిత ఆపరేషన్ నిర్వహించి మరుసటి రోజు వారి గ్రామం నందు వదలడం జరుగుతుందని నిర్వాహకులు తెలియజేశారు. కార్యక్రమంలో రాస్ పొదుపు సంఘాల సభ్యులు, రాస్ వయోవృద్ధుల సంఘం అధ్యక్షుడు సిద్ధయ్య, వయోవృద్ధుల సిబ్బంది మంజునాథ, మోహన్. ఫీల్డ్ అధికారి ఓటి వెంకట్ కుమార్, నిర్వహణ సమాచార వ్యవస్థ శ్రీ ముని పార్థసారథి, అని మేటర్ రేవతి, గాయత్రి, జ్ఞానప్రసున్న, ఆఫీసర్ అసిస్టెంట్ తిరుపాలు, నవజీవన్ కంటి ఆసుపత్రి డాక్టర్ వారి బృందం పాల్గొన్నారు.

దొంగతనం కేసులో ఒకరి అరెస్టు

విశాలాంధ్ర-నాయుడుపేట: నాయుడుపేట పోలీస్ అధికారులు అత్యంత ప్రతిభతో ఇటీవల కాలంలో నేరాలు అదుపులోకి తీసుకొస్తున్నారు. పోలీసులు కథనం మేరకు, నాయుడుపేట పట్టణపరిధిలో శ్రీరామ్ నగర్ కు చెందిన కన్నలి తిరుపాలయ్య ఇంటిలో ఈ నెల 8వ తారీఖున రాత్రి తనఇంట్లో తలుపుతీసి నిద్రపోయాడు. 9వ తారీఖు ఉదయం నిద్ర లేచి చూడగా తన ఇల్లు చోరీకి గురైనట్లు గుర్తించాడు. నాయుడుపేట పోలీస్ స్టేషన్ నందు చోరీకి సంబంధించినట్లు ఫిర్యాదు చేశాడు. తన ఇంట్లో ఐదు లక్షల రూపాయల విలువైన హెచ్ పి.కంపెనీకి చెందిన లాప్టాప్, నాలుగుసవర్లు బంగారుకడియం, మూడు సవర్ల బంగారు చైను, డాలరు, రెండు సవర్లు బంగారు రింగులు తన పీహెచ్డీ ప్రొవిజినల్ చోరీకి గురైనట్టు తన ఫిర్యాదులో తెలియజేశాడు. నాయుడుపేట డిఎస్పి చెంచు బాబు ఆదేశాలతో పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ బాబి చోరీ చేసిన వ్యక్తిని తన తెలివితేటలు ఉపయోగించి కటకటాల వెనక్కి నెట్టాడు. పెళ్లకూరు మండలం, దిగువచావలి గ్రామంకి చెందిన 26 సంవత్సరాల యువకుడు కన్నలి కృష్ణచైతన్య దొంగతనానికి పాల్పడినట్లు గుర్తించారు. సోమవారం గోమతి సెంటర్ వద్ద ముద్దాయిని అరెస్టుచేసి, అతని వద్ద చోరీ సొత్తును స్వాధీన పరుచుకుని ముద్దాయిని రిమాండ్‌కు పంపారు. ఈ కేసులో ప్రతిభ కనబరచిన నాయుడుపేట అర్బన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ బాబీ, సిబ్బంది పోలయ్య, చిరంజీవి, వెంకటేశ్వర్లు లను డి.ఎస్.పి చెంచుబాబు ప్రత్యేకంగా అభినందించారు.

శ్రీ అభయ ఆంజనేయ స్వామి నూతన విగ్రహ ప్రతిష్ఠ

విశాలాంధ్ర-గుడిపాల: గుడిపాల మండలంలోని అత్తిగారిగుట్ట, క్రిష్ణజిమ్మాపురం గ్రామ పంచాయతి, 13 గొల్లపల్లి, 197 రామాపురం వద్ద శ్రీ జగద్గురు శ్రీమద్విరాట్ పోతులూరు వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి ధ్యాన మఠం మరియు శ్రీ కాశీలింగేశ్వర స్వామి దేవస్థానము నందు శ్రీ అభయ ఆంజనేయ స్వామి నూతన విగ్రహ ప్రతిష్ఠ మహాకుంభాభిషేకానికి ముఖ్య అతిథిగా చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ తండ్రి గురజాల చెన్న కేశవులు నాయుడు హాజరయ్యారు. కార్యక్రమంలో ఉమ్మడి పార్టీల నాయకులు కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

గంగమ్మ తల్లి సేవలో బొజ్జల బృందమ్మ

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి తల్లి బొజ్జల బృందమ్మ పట్టణంలోని ఒకటవ వార్డు పరిధిలోని వీఎం పల్లెలో వెలసిన గంగమ్మ తల్లిని సోమవారం దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం అక్కడే ఆమె అన్నదానం చేశారు. అనంతరం బొజ్జల బృందమ్మ ను గంగమ్మ కమిటీ సభ్యులు ఘనంగా శాలువాతో సత్కరించి అమ్మవారి తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మల్లీశ్వరి, కూలి సన్నీ, కోబాకు లక్ష్మణ్, రామకృష్ణ, వెంకయ్య బాబు, సాయి చరణ్, దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

ఎలీనాబెట్టిని ప్రైవేట్ పాఠశాలపై
క్రిమినల్ కేసు నమోదు చేయాలి

- వారికి వత్తాసు పలుకుతున్న విద్యాశాఖ అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలి
- ఏఐఎస్ఎఫ్ డిమాండ్

విశాలాంధ్ర-పలమనేరు: ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా పనిచేస్తున్నటువంటి ఎలినాబెట్టిని ప్రైవేట్ పాఠశాలపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని వారికి వత్తాసు పలుకుతున్న విద్యాశాఖ అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలని ఏఐఎస్ఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం మిలాద్ ఉన్ నబి పండుగ కారణంగా ప్రభుత్వ సెలవుదినం ఉన్నప్పటికీ పలమనేరు పట్టణంలో ఉన్నటువంటి ఎలినా బెట్టిని ప్రైవేటు పాఠశాల ప్రభుత్వాన్ని నిబంధనలు తుంగలో తొక్కి పాఠశాలలో క్లాసులు నిర్వహించడాన్ని ఏఐఎస్ఎఫ్ నాయకులు అడ్డుకుని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వ సెలవుదినం ఉన్నప్పటికీ ప్రభుత్వం నిబంధనలు లెక్కచేయకుండా పాఠశాలలో క్లాసులు నిర్వహించడం చట్టపరంగా నేరమన్నారు. పాఠశాలలో ఉన్నటువంటి విద్యార్థులను బయటకు పంపించకుండా పాఠశాల యాజమాన్యం విద్యార్థుల తల్లిదండ్రులకు ఫోన్ చేసి రెచ్చకొట్టే ప్రయత్నం చేయడాన్ని దుయ్య బట్టారు. సెలవు దినంలో పాఠశాలలు నిర్వహించడం చట్టరీత్య నేరం కాబట్టి మేము ఇక్కడికి వచ్చి పాఠశాలకు సెలవు ఇప్పించాం అని తల్లితండ్రులు తో అనగా ఫీజులు మేము కడుతున్నాం మీకు ఏం సంబంధం అని ఏఐఎస్ఎఫ్ నాయకులతో వాగ్వాదానికి దిగడం జరిగిందన్నారు. యాజమాన్యంను ప్రశ్నిస్తే ఏఐఎస్ఎఫ్ నాయకుల మీద కేసులు పెడతామని బెదిరించడం తగదన్నారు. ఈ విధంగా ఎన్నో సార్లు పాఠశాల యాజమాన్యం సెలవు దినాలలో పాఠశాల నడుపుతున్నప్పటికీ ఇక్కడ ఉన్నటువంటి విద్యాశాఖ అధికారులు వారి మీద ఎటువంటి చర్యలు తీసుకోలేదని ఇప్పటికే పలుమార్లు ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో విద్యాశాఖ అధికారులకు వినతి పత్రాలు అందజేసినప్పటికీ ఎక్కడా కూడా చర్యలు తీసుకున్నటువంటి డోకాలు కనిపించడం లేదన్నారు. ఈ విధంగా ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా పనిచేస్తున్నటువంటి పాఠశాలలకు వెళ్లి ప్రశ్నిస్తే తల్లిదండ్రులను నాయకులు పైన గొడవలకు దింపుతున్నటు వంటి పాఠశాలల పైన వెంటనే క్రిమినల్ కేసు నమోదు చేసి ఆ పాఠశాల యొక్క గుర్తింపును రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు షేక్ బాబు రిషి, బాలాజీ, షాహిద్, విలియమ్, సాయిచరణ్, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

గూడూరు రూరల్ పరిధిలో ఒకరు మృతి

విశాలాంధ్ర-గూడూరు: గూడూరు రూరల్ పరిధిలోని పోటు పాలెం కూడలి వద్ద వున్న బస్ స్టాండ్ లో ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. గూడూరు రురాల్ ఎస్ఐ మనోజ్ కుమార్ కథనం మేరకు గూడూరు పట్టణానికి చెందిన ముక్తియర్ (60) మతి స్థిమితం లేకుండా తిరుగు తుంటాడు అన్నారు. ఈ క్రమంలో అనారోగ్యంతో మృతి చెందినట్లు భావిస్తున్నామన్నారు. ఈయనకు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. అనంతరం కెసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

స్కూటరిస్టును ఢీకొని బోల్తా పడ్డ బొలెరో

- స్కూటరిస్ట్ మృతి.. 23 మందికి గాయాలు
- 8 మందికి తీవ్ర గాయాలు.. చిత్తూరు వైద్యశాలకు తరలింపు
- క్షతగాత్రులను పరామర్శించిన ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి

విశాలాంధ్ర-పలమనేరు: స్కూటరిస్ట్‌ను ఢీకొని బొలెరో వాహనం బోల్తా పడిన ఘటనలో ఒక వ్యక్తి మృతి చెందగా 23 మంది గాయపడిన ఘటన పెద్దపంజాణి మండలంలోని గుత్తివారి పల్లి వద్ద ఆదివారం చోటుచేసుకుంది. స్థానికుల కథనం మేరకు.. పెద్దపంజాణి మండలం వీరపల్లి పంచాయతీ మారప్పల్లెకు చెందిన సుమారు 25 మంది పలమనేరు మండలంలోని కొలమాసిన పల్లి పంచాయతీ గుండ్లపల్లిలో జరిగిన ఒక కార్యానికి హాజరై బొలెరో వాహనంలో స్వగ్రామానికి తిరుగు పయనమయ్యారు. రాయలపేట పంచాయతీ గుత్తివారి పల్లె సమీపానికి చేరుకోగానే పలమనేరు మున్సిపాలిటీ గడ్డురు కాలనీకి చెందిన మణి (43) కూరగాయల కొత్తపల్లి నుంచి ద్విచక్ర వాహనంపై పలమనేరుకు వస్తుండగా ఎదురెదురుగా ఢీకొనడంతో బొలెరో వాహనం బోల్తా పడింది. ఈ ప్రమాదంలో ద్విచక్ర వాహనం పై వస్తున్న మణి అక్కడికక్కడే మృతి చెందగా బొలెరో వాహనం లోని 23 మంది గాయపడ్డారు. స్థానికుల ద్వారా సమాచారం అందుకున్న 108 సిబ్బంది క్షతగాత్రులను పలమనేరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ప్రథమ చికిత్స అనంతరం వీరిలో 8 మంది పరిస్థితి విషమంగా ఉండటంతో ఇక్కడి వైద్యులు చిత్తూరుకు రెఫర్ చేశారు.

తక్షణం స్పందించిన ఎమ్మెల్యే అమర్

ప్రమాద విషయం తెలుసుకున్న శాసనసభ్యులు అమర్నాథ్ రెడ్డి స్థానిక ప్రభుత్వాసుపత్రికి చేరుకొని ఆసుపత్రి సూపరింటెండెంట్ శారదమ్మతో పాటు వైద్య సిబ్బందిని అప్రమత్తం చేసి క్షతగాత్రులకు త్వరితగతిన చికిత్సలు అందేలా చూశారు. మరోవైపు క్షతగాత్రులను పరామర్శించి ధైర్యం చెప్పారు. ఇలా ఉండగా పరిస్థితి విషమంగా ఉన్న ఎనిమిది మందిని స్థానిక వైద్యులు చిత్తూరుకు రెఫర్ చేయగా 108 వాహనాలు ఆలస్యంగా రావడంపై ఆయన అసహనం వ్యక్తం చేశారు. దీనిపై చిత్తూరు డిసిహెచ్ఎస్‌కు ఫోన్ చేసి వాహనాల ఆలస్యంపై ఫిర్యాదు చేశారు. అనంతరం క్షతగాత్రులను తరలించేంతవరకు ఆస్పత్రి వద్దే ఉండి ఆయన పర్యవేక్షించారు. ప్రమాదంలో గాయపడిన వారు వెంకటమ్మ (42) సుబ్రహ్మణ్యం(50), సి.జి.సుబ్రహ్మణ్యం(62), ఎం. వెంకటమ్మ(46), ఆర్. బోస్ (20), రత్నమ్మ (50), లలిత (35), పాపన్న (62), రాజు(39), లలితమ్మ(45), కృష్ణప్ప (55), మల్లికార్జున (45),కాంతమ్మ(50), నరేష్ (29), కృష్ణకుమారి (20), సుబ్రహ్మణ్యం (48),వెంకటప్ప (70), టి నాగవేణి (40), సిజి గుర్రప్ప (60), సి.గురవరాజు (36), రామయ్య (39), సుబ్రహ్మణ్యం (45) అప్పయ్యలు గాయపడ్డారు. వీరిలో రత్నమ్మ, మల్లికార్జున, కాంతమ్మ, నరేష్, కృష్ణ కుమార్, గురవరాజు, రామయ్య, అప్పయ్యల పరిస్థితి విషమంగా ఉండటంతో రిఫర్ చేశారు. ఈ ప్రమాదంపై పోలీసులు నమోదు చేసివిచారణ చేపడుతున్నారు.

రైతుల అభివృద్దే ప్రభుత్వ ధ్యేయం: మేకల తిరుమల రెడ్డి

విశాలాంధ్ర-రామచంద్రాపురం: పాడి రైతుల అభివృద్ధి ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందని తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు తిరుమలరెడ్డి అన్నారు. సోమవారం బస్సు ఘన అభివృద్ధి సంస్థ రాష్ట్రీయ గోకుల్ మిషన్ ఆధ్వర్యంలో మండలంలోని పివిపురంలో ఏర్పాటుచేసిన గర్భ కోసం వ్యాధుల చికిత్స శిబిరం, రైతు అవగాహన సదస్సు ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాడి పశువులు పై మన మండలం అధికంగా ఆధారపడి ఉన్నారని చెప్పారు. పశువులకు వచ్చే వ్యాధులను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ వైద్యశాల సలహాలు తీసుకోవాలని ఆయన కోరారు. జిల్లా పశుగణాభివృద్ధి సంఘం డిప్యూటీ డైరెక్టర్ బాలసుబ్రమణ్యం గర్భ కోసం బాధలను పలు పశువులకు పరీక్ష చేశారు అలాగే 90 శాతం పేదలకు పుట్టడంపై అవగాహన కల్పించారు ఈ క్రమంలోనే ఏడాదికి ఒక దూడ పుట్టాలంటే ఎలాంటి పోషణ తీసుకోవాలని పాడి రైతులకు చెప్పారు. అనంతరం సుమారు 100 పార్టీలకు వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందలను పంపిణీ చేశారు. పాడి రైతులకు మందులతో పాటు మినరల్ మిక్సర్ ని ఉచితంగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు జనార్దన్ చౌదరి, తెదేపా నాయకులు రాజేష్, మల్లిరెడ్డి, ప్రాంతీయ పశు వైద్యశాల చంద్రగిరి అసిస్టెంట్ డైరెక్టర్ చంద్రశేఖర్ రెడ్డి వైద్యాధికారులు జయ కిషోర్ హేమ కుమార్, వైద్య బృందం గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

సమగ్ర శిక్ష ఉద్యోగులను క్రమబద్ధీకరించాలి

జేపీసీ రాష్ట్ర గౌరవాధ్యక్షులు ఏవీ నాగేశ్వరరావు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: సమగ్ర శిక్షలో దశాబ్ద కాలంపైగా కాంట్రాక్టు ప్రాతిపదికన పనిచేస్తున్న ఉద్యోగులను ప్రభుత్వం వెంటనే క్రమబద్ధీకరించాలని ఆ యూనియన్ రాష్ట్ర జేపీసీ గౌరవాధ్యక్షులు ఏవీ నాగేశ్వరరావు డిమాండే చేశారు. తిరుపతిలోని వేమన విజ్ఞాన కేంద్రంలో సోమవారం రాయలసీమ జోనల్ పరిధిలోని సమగ్ర శిక్ష జేపీసీ ఉద్యోగులు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన నాగేశ్వరరావు మాట్లాడుతూ ఉద్యోగులందరికీ ఉద్యోగ భద్రత కల్పించాలని... హెచ్ఆర్ పాలసీ అమలు చేయాలని కోరారు. సమ్మె కాలానికి సంబంధించి బకాయిలు చెల్లించాలని డిమాండు చేశారు. గత ప్రభుత్వంలో ఉద్యోగులతో చేయించుకున్న లోప భూయిష్టమైన అగ్రిమెంట్ సవరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జేపీసీ నాయకులు కాంతారావు, మునిరత్నం, రవి, శివకుమార్, ప్రశాంత్, సుబ్రహ్మణ్యం, పెంచలయ్య, దేవరాజు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేస్తా

– చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు

విశాలాంధ్ర –చిత్తూరు : జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేస్తానని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు తెలిపారు.కొత్తగా ఎన్నికైన చిత్తూరు జిల్లా శాఖ ఏపీడబ్ల్యూజే కార్యవర్గ సభ్యులు, అలాగే చిత్తూరు ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గ కార్యవర్గ సభ్యులు సోమవారం చిత్తూరు ఎంపి కార్యాలయంలో చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావును మర్యాద పూర్వకంగా కలిసి, దుశ్శా లతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎంపీ దగ్గుమళ్ళ నూతన కార్యవర్గ సభ్యులను అభినందించారు.ఈ సందర్భంగా ఆయన ప్రెస్ క్లబ్ అందిస్తున్న సేవలను, అందులో సదుపాయాలు, ఆర్థిక వనరులకు సంబంధించిన అంశాలపై పాత్రికే యులతో సుదీర్ఘంగా చర్చించారు. సమాజసేవ కోసం జర్నలిస్టులు నిస్వార్థంగా పనిచేయడం అభినం దనీయమన్నారు. ఈ క్రమంలో పాత్రికేయులు ఇంటి పట్టాలు, హెల్త్ కార్డులు, రైల్వే పాసుల మంజూ రుకు.. సంబంధించిన పలు సమస్యలను చిత్తూరు పార్లమెంటు సభ్యులు దృష్టికి తీసుకెళ్లగా ఆయన ఇందుకు సానుకూలంగా స్పందిం చారు. ప్రతి అంశాన్ని శాస్త్రీయ కోణంలో ఆలోచించి, పరిష్కార మార్గాన్ని చూపుతానని ప్రసాదరావు చిత్తూరు పాత్రికేయులకు హామీ ఇచ్చారు. జర్నలిస్టుల సంక్షేమానికి సంబంధించి, చిత్తూరు ఎంపీ స్పందించిన తీరు పై పాత్రికేయ మిత్రులు హర్షం వ్యక్తం చేశారు. ఎంపీని కలిసిన వారిలో ఏపీడబ్ల్యూజే చిత్తూరు జిల్లా శాఖ అధ్యక్షులు లోకనాథం, కార్యదర్శి మురళి, కార్యనిర్వాహక కార్యదర్శి అశోక్, చిత్తూరు ప్రెస్ క్లబ్ అధ్యక్షులు రమేష్, కార్యదర్శి కాళేశ్వర్ రెడ్డి, ఉపాధ్యక్షులు శివ, పవన్ , ఇతర కార్యవర్గ సభ్యులు, సీనియర్ జర్నలిస్టులు ఉన్నారు.

మాజీ మంత్రి ఆర్కే రోజాకి అభినందనల వెల్లువ

విశాలాంధ్ర – పుత్తూరు టౌన్: ఏపీ రాష్ట్ర వైఎస్ఆర్సిపి పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధిగా నియమితులైన మాజీ మంత్రి ఆర్కే రోజాకి నగరి నియోజకవర్గం వైసీపీ నేతలు సోమవారం అభినందనలు తెలియజేసి శు భాకాంక్షలు తెలియజేశారు. మాజీ మంత్రి ఈ పదవిని స్వీకరించి నగరికి విచ్చేసిన సంద ర్భంగా మాజీ మంత్రి నివాసంలో పదవి రావ డం పట్ల ఘనంగా పూలమాల వేసి శాలు వాలు కప్పి సన్మానం చేశారు. పార్టీలో అంకితభావంతో పనిచేస్తూ పార్టీ కార్యకర్తలకు, నాయకులకు అందుబాటులో ఉంటూ గత 14 సంవత్సరాలుగా నగరి నియోజకవర్గ ప్రజలకు సేవలందిస్తూ రాష్ట్ర మంత్రిగా ఎనలేని సేవలు చేసిన ఆర్కే రోజాకి పార్టీలో సముచిత స్థానం కల్పించడం పట్ల హర్షం వ్యక్తం చేసి ఆమెకు అభినందనలు తెలిపి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ పార్టీ నాయకులు, పుత్తూరు మున్సిపాలిటీ ఛైర్మన్ ఏ.హరి, మోహన్ రెడ్డి, నారాయణ రెడ్డి, మునెయ్య, సత్య, ఉదయ్ కుమార్, రాజేష్, కృష్ణ ముదిరాజు, చిన్న, రమేష్, చిరంజీవి, మనోహర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పూర్ణాహుతితో ముగిసిన శ్రీ కల్యాణ వేంకటేశ్వర స్వామి వారి పవిత్రోత్సవాలు..!

– హాజరైన మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి దంపతులు

విశాలాంధ్ర –తిరుపతి రూరల్ : తిరుపతి రూరల్ మండలం తుమ్మల గుంట శ్రీ కల్యాణ వేంకటేశ్వర స్వామి వారి ఆలయంలో మూడు రోజుల పాటు జరిగిన పవిత్రోత్సవాలు సోమవారం సాయంత్రం పూర్ణాహుతితో ఘనంగా ముగిశాయి. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేకంగా వైదిక కార్యక్రమాలు నిర్వహించారు. ముందుగా ప్రధాన ఆలయంలోని మూలమూర్తిని సుప్రభాతంతో మేల్కొలిపి, తోమాల సేవ, కొలువు, పంచాంగశ్రవణం, సహస్రనామార్చన నిర్వహించారు. స్వామి, అమ్మవారి ఉత్సవర్లను కల్యాణమండపంలోకి వేంచేపు చేశారు. ఉదయం 10.30గంటల నుంచి శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ కల్యాణ వేంకటేశ్వర స్వామి వారి ఉత్సవమూర్తులకు వేడుకగా స్నపన తిరుమంజనం నిర్వహించారు. ఇందులో భాగంగా పాలు, పెరుగు, తేనె, చందనం, కొబ్బరినీళ్లతో విశేషంగా అభిషేకం చేశారు. తిరుమంజనంలో స్వామి అమ్మవార్లను తులసి, వివిధ సాంప్రదాయ పుష్ప మాలలతో ప్రత్యేకంగా అలంకరించారు. అనంతరం సాయం త్రం 6గంటల నుంచి స్వామి, అమ్మవార్లను గ్రామంలో ఊరేగింపుగా తీసుకువెళ్లగా స్వామి, అమ్మవార్లు భక్తులను అనుగ్రహించారు. ఆ తరువాత యాగశాలలో వైదిక కార్యక్రమాలు, పూర్ణాహుతి, కుంభప్రోక్షణ, ఆచార్య బహుమానం వంటి క్రతువులు నిర్వహిస్తూ సమర్పణ చేపట్టారు. పూర్ణాహుతికి హాజరైన మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి దంపతులు మూడు రోజుల పాటు జరిగిన పవిత్రోత్సవాలు సోమవారం సాయంత్రం ముగియడంతో చంద్రగిరి మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, చెవిరెడ్డి లక్ష్మీ దంపతులతో పాటు తుడా మాజీ ఛైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి, హర్షిత్ రెడ్డిలు పూర్ణాహుతికి హాజరై మొక్కులు తీర్చుకున్నారు. గత మూడు రోజులుగా పవిత్రోత్సవాల నిర్వహణకు కంకణదారుడై నడిపిస్తున్న చెవిరెడ్డి రఘునాథరెడ్డి, మంజులలు పవిత్ర హోమంలో భాగస్వాములయ్యారు. ఈ ముగిం పు కార్యక్రమంలో వేద పాఠశాల నుంచి వచ్చిన వేద విద్యార్థులు వేద పఠనం సాగించి స్వామి, అమ్మవార్లకు నివేదన చేశారు.

కొబ్బరి చిప్పల కోసం కొటేషన్లు ఆహ్వానం

విశాలాంధ్ర–శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వర ఆలయంలో భక్తులు సమర్పించే కొబ్బరి చిప్పలు ఉన్నవి ఉన్నట్లుగా తీసుకెళ్లడానికి కొటేషన్లు ఆహ్వానిస్తున్నట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి ఎస్ వీఎస్ఎన్ మూర్తి కోరారు. ఈ మేరకు ఆయన సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. గత నెల 16 నుంచి ఈ నెల 15వ తేదీ వరకు భక్తులు సమర్పించి కొబ్బరి చిప్పలు అందుబాటులో ఉన్నట్లు ఆయన పేర్కొన్నారు. ఆసక్తి గల వారు మంగళవారం సాయంత్రం 5గంటల లోపు కొటేషన్లు సమర్పించాలని ఈవో మూర్తి కోరారు.

ఎంఎస్ సుబ్బలక్ష్మికి ఘన నివాళి

విశాలాంధ్ర – తిరుపతి: ప్రముఖ సంగీత విద్వాంసురాలు ఎంఎస్ సుబ్బలక్ష్మి 108వ జయంతి సందర్భంగా సోమవారం ఉదయం ఆర్టీసీ బస్టాండ్ కూడలిలో ఆమె విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించిన తిరు పతి నగరపాలక సంస్థ మేయర్ డాక్టర్ శిరీష, శ్రీ వెంకటేశ్వర సంగీత కళాశాల ప్రిన్సిపాల్ అధ్యాపకులు.తిరుమల తిరుపతి దేవస్థానం మరియు శ్రీ ఎస్వీ సంగీత నృత్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఉమా ముద్దుబాల ఆధ్వర్యంలో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.మేయర్ మాట్లాడుతూ సంగీత సరస్వతి ఎంఎస్ సుబ్బలక్ష్మి జయంతి వేడుకలు జరుపుకోవడం మన అదృష్టమని తెలియజేశారు. ఆమె గానంతో చేసిన సుప్రభాతంతో మేలుకొలుపుతుందని తెలిపారు. శ్రీనివాస సేతు (వారధి) నిర్మాణ దశలోవిగ్రహాన్ని అక్కడి నుంచి తొలగించడం. నిర్మాణ పనులు పూర్తి కావడంతో తిరిగి యధాస్థానంలో ప్రతిష్టించడం జరిగిందని తెలిపారు.అనంతరం శ్రీ వెంకటేశ్వర సంగీత నృత్యకళా శాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొని సుబ్బలక్ష్మి గానం చేసినటువంటి కొన్ని కీర్తనలు పాడి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో తిరుపతి నగరపాలక సంస్థ మేయర్ డాక్టర్ శిరీష తో పాటు సంగీత నృత్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఉమా ముద్దుబాల, ఆప్కాన్స్ స్వామి, తదితరులు పాల్గొన్నారు.

మిలాద్–ఉన్–నబి సందర్భంగా అన్నదానం

విశాలాంధ్ర – తిరుపతి: మహమ్మద్ ప్రవక్త పుట్టినరోజు సందర్భంగా మిలాద్ ఉన్న నబి పర్వదినమున సోమవారం కృష్ణాపురంతాణ వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు . ముఖ్య అతిథిగా తిరుపతి నగరపాలక సంస్థ మేయర్ డాక్టర్శిరీష, గౌరవ అతిథులుగా మత పెద్దలు మసీదు ముత్తువల్లిలో, రాజకీయ నాయకులు, మత గురువులు తిరుపతి ముస్లిం సోదర సోదరీమణులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ మొహమ్మద్ ప్రవక్త సర్వ మానవులకు శాంతి జరగాలని వారు చెప్పిన విధంగా నడుచుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమం సయ్యద్ షఫీ,అహ్మద్ ఖాదరి, ప్రభుత్వ ఖాజీ ఆధ్వర్యంలో జరిగినది .ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు ఎం.జె.సి.చైర్మన్ కె.ఎస్. ముత్తుజా, సీనియర్ వైఎస్ఆర్సిపి మైనార్టీ నాయకులు షేక్ చాంద్ బాషా, షేక్ కపూర్, సయ్యద్ హుజేర్,మాలిక్, షేక్ సలీం, షేక్ మౌలా,28 వార్డ్ కార్పొరేటర్ పొన్నాల చంద్ర, వైయస్సార్ సిపి సీనియర్ నాయకులు సాకం ప్రభాకర్, తిరుపతి ముస్లిం సోదరులు, సోదరీమణులు, తిరుపతిశాఖ శిశు బృందం పాల్గొన్నారు.